# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 146 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం- 14 - సెప్టెంబర్ - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad


## ఆంధ్రోళ్ల మీద రేవంత్ రెడ్డిది కపట ప్రేమ : హరీశ్‌రావు



మేం పోరాడి తెలంగాణ సాధించామని హరీశ్‌రావు స్పష్టం

నాడు తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా నాయకుల అడుగులకు మడుగులొత్తావు.

అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకున్నాడు.

కేసీఆర్ ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోయారని హరీశ్‌రావు స్పష్టం

గతంలో ఢిల్లీలో చిట్‌చాట్ చేసి అదానీకి ఓల్డ్ సిటీ అప్పజెప్పిన అన్నడు..

హైదరాబాద్ : తెలంగాణలో ఉంటున్న ఆంధ్రోళ్ల మీద సీఎం రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నాడు తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా నాయకుల అడుగులకు మడుగులొత్తావు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కలిసి రాలేదు. మేం పోరాడి తెలంగాణ సాధించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కోకాపేట్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఆంధ్రా నాయకులు, ప్రజల మీద రేవంత్ రెడ్డి ఏదో ప్రేమ వలకబోస్తున్నాడు. అది కపట ప్రేమ. మిగతా..2లో

## చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి

మొగిలి ఘాట్ దగ్గర ఓ బస్సు లారీలను ఢీ కొట్టింది.

ప్రమాదంలో 30 మంది వరకు గాయాలైనట్లు తెలుస్తోంది.



చిత్తూరు : చిత్తూరు జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మొగిలి ఘాట్ దగ్గర ఓ బస్సు లారీలను ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 మంది వరకూ చనిపోయినట్లు సమాచారం. అయితే ఈ ప్రమాదంలో 30 మంది వరకు గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మిగతా..2లో

## నాటో దేశాలకు పుతిన్ 'లాంగ్ రేంజ్' వార్నింగ్

లాంగ్ రేంజ్ మిస్సైల్స్‌తో రష్యా భూభాగంపై జరుగుతున్న దాడులు పెరిగాయి.

నేరుగా ఉక్రెయిన్ సంక్షోభంలో తలదూర్చడమే అవుతుందని పుతిన్ తెలిపారు.

లాంగ్ రేంజ్ క్షిపణులను వాడే సామర్థ్యం ఉక్రెయిన్‌కు లేదని పుతిన్ తెలిపారు.



మాస్కో: రష్యాతో జరుగుతున్న యుద్ధంలో.. ఉక్రెయిన్‌కు నాటో దళాలు మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. మిగతా..2లో

## పవన్‌కల్యాణ్ సినిమా ఆర్టిస్టు..
# చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ : వైఎస్ జగన్ ఎద్దేవా

బాధితులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు .

రాష్ట్రంలో ఏది జరిగినా జగన్ కారణమంటూ జగన్ నామాన్ని జపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు.

ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం

ఏలేరు రిజర్వాయర్ కింద వరదలొస్తాయని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయలేదని పేర్కొన్నారు.



అమరావతి : ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏపీలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వైసీపీ అధినేత , మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో వరదలకు నష్టపోయిన గ్రామాలను జగన్ శుక్రవారం సందర్శించి, బాధితులను పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమా వేశంలో మాట్లాడారు. బాధితులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు మిగతా..2లో

## లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలం దేవస్థానానికి చోటు..



దేవస్థానం ఈవో పెద్దిరాజు శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతలను వివరించారు

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైల క్షేత్రానికి చోటు లభించడం సంతోషం కలిగిస్తుందన్నారు.

సహజ జలధారలు మొదలైనవన్నీ క్షేత్ర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు.

భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకున్నది. ఆ సంస్థ దక్షిణ భారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి మిగతా..2లో

# సాధారణ విపత్తులా ఈ విపత్తును చూడకండి..

- ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగిందని పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారని సీఎం అన్నారు
- ఉదారంగా సాయం చేయండి..
- వరద నష్టాలపై అంచనాల కోసం ఏర్పాటైన కేంద్ర బృందం
- కేంద్రం ప్రజలను ఆదుకునేందుకు ఉదారత చూపాలని సీఎం కోరారు.



విజయవాడ : రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల కారణంగా ఊహించని విపత్తు తలెత్తి అపార నష్టాన్ని,కష్టాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.కేంద్రం ప్రజలను ఆదుకునేందుకు మిగతా..2లో

## పోర్ట్ బ్లెయిర్ ఇకనుంచి శ్రీ విజయపురం.. ప్రకటించిన అమిత్‌షా




అండమాన్ నికోబార్ ఐలాండ్స్ రాజధాని నగరమైన పోర్ట్ బ్లెయిర్

వలస పాలకుల ముద్ర నుంచి దేశానికి విముక్తి కల్పించాలనే ప్రధాన నరేంద్ర మోదీ

చరిత్రలో సుస్థిర స్థానం ఉందని, ఒకప్పుడు చోళ సామ్రాజ్యం

## వైసీపీ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతోంది.



జగ్గయ్యపేట వైసీపీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆ పార్టీ శ్రేణులు టీడీపీలో చేరారు.

వీరందరికీ పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు మంత్రి లోకేష్.

తాజా చేరికలతో టీడీపీ బలం 18కి పెరిగింది. వైసీపీ బలం 13కి పడిపోయింది. మిగతా..2లో

# జగన్ పిటీషన్‌పై విచారణ.. ఏపీ హైకోర్టు సీరియస్

- కోర్టులను ప్రచార వేదికలుగా చేసుకుంటున్నరాంటూ అసహనం వ్యక్తం చేసింది.
- భారీగా ఖర్చులు విధిస్తామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.
- కోర్టును ప్రచార వేదికలుగా వాడుకుంటున్నారని వ్యాఖ్యానించింది.



అమరావతి, సెప్టెంబర్ 13: కొందరు పిటిషనర్లు కోర్టుల సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఏపీ హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ప్రచార వేదికలుగా చేసుకుంటున్నరాంటూ అసహనం వ్యక్తం చేసింది. ఇంప్లీడ్ పిటిషన్‌లో వాడిన భాషపై ఆగ్రహం వ్యక్తం చేసింది. భద్రత పునరుద్ధరించాలని మాజీ సీఎం జగనే నేరుగా కోర్టుకు వచ్చారని.. ఇందులో మూడో వ్యక్తి ఇంప్లీడ్ కావడం ఏంటని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇంప్లీడ్ పిటిషన్‌ను కొట్టేసి.. భారీగా ఖర్చులు విధిస్తామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. జగన్‌కు భద్రత కేసులో ప్రభుత్వ కౌంటర్‌కు రిప్లే వేసేందుకు గడువు కావాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ పిటీషన్‌లో ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా వలీ తాను కూడా ఇంప్లీడ్ అవుతానంటూ పిటీషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం.. కోర్టును ప్రచార వేదికలుగా వాడుకుంటున్నారని వ్యాఖ్యానించింది. కోర్టులను క్రీడా మైదానాలుగా భావిస్తున్నారా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది ధర్మాసనం.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా..

## ప్రభుత్వానికి హరీశ్ రావు సూటి ప్రశ్న

శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం

పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని..

ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి

రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలనుకుంటున్నారు.



హైదరాబాద్ : పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని..

# వైసీపీ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతోంది.

మొదటి పేజి తరువాయి

అమరావతి, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చాక.. తాజాగా జగ్గయ్యపేట మునిసిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. జగ్గయ్యపేట వైసీపీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆ పార్టీ శ్రేణులు టీడీపీలో చేరారు. దీంతో ఈ మునిసిపాలిటీ టీడీపీ కైవసం అయ్యింది. శుక్రవారం నాడు మంత్రి నారా లోకేష్ సమక్షంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పలువురు వార్డు కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో.. 7వ వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ దంపతులు, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, 23వ వార్డు కౌన్సిలర్ డి రమాదేవి దంపతులు ఉన్నారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు మంత్రి లోకేష్. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే.. వైసీపీ నేతల తీరుపై విమర్శలు గుప్పించారు. మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా వైసీపీని వీడుతారనే ప్రచారం జరుగుతోందన్నారు. అది ఆయన వ్యక్తిగత నిర్ణయం అని అన్నారు. జగ్గయ్యపేట మునిసిపాలిటీ ఇక టీడీపీది అని అన్నారు. వాస్తవానికి ఈ మునిసిపాలిటీలో టీడీపీకి 14 మంది కౌన్సిలర్లు ఉండగా వైసీపీకి 17 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అయితే, తాజా చేరికలతో టీడీపీ బలం 18కి పెరిగింది. వైసీపీ బలం 13కి పడిపోయింది. దీంతో జగ్గయ్యపేట మునిసిపాలిటీ టీడీపీ వశమైపోయింది. పార్టీ మారిన నేతలు మాట్లాడుతూ.. 5 ఏళ్లు వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. మునిసిపాలిటీ అభివృద్ధి కోసమే టీడీపీలో చేరుతున్నామని ప్రకటించారు.

### ఏలూరులోనూ ఇదే పరిస్థితి..

ఏలూరులోనూ వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చారు సొంత పార్టీ నేతలు. నగర కార్పొరేషన్‌లో ఐదుగురు వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్లు పార్టీకి రాజీనామా చేశారు. వీరంతా టీడీపీలో చేరారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి.. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నాటో దేశాలకు పుతిన్ 'లాంగ్ రేంజ్' వార్నింగ్

మొదటి పేజి తరువాయి

అయితే నాటో దేశాలు పంపిన లాంగ్ రేంజ్ మిస్సైల్స్‌తో రష్యా భూభాగంపై జరుగుతున్న దాడులు పెరిగాయి. దీన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యతిరేకించారు. పాశ్చాత్య దేశాల ఆయుధాలు వాడడం అంటే, నేరుగా నాటో దేశాలతో యుద్ధం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. అంటే రష్యాతో అమెరికా, దాని మిత్రదేశాలు నేరుగా యుద్ధంలో పాల్గొన్నట్లు అవుతుందని పుతిన్ తెలిపారు. ఒవకేళ ఆ దేశాలు అలాగే తమ వెపన్స్‌తో దాడి చేస్తే, అప్పుడు స్పందన కూడా ఆ రేంజ్‌లో ఉంటుందని పుతిన్ వార్నింగ్ ఇచ్చారు. సుదీర్ఘ దూరం ప్రయాణించే క్షిపణులను వాడడం అంటే నేరుగా ఉక్రెయిన్ సంక్షోభంలో తలదూర్చడమే అవుతుందని పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ ఇటీవల తన దాడుల్లో పశ్చిమ దేశాలు అందజేసిన స్టార్మ్ షాడోస్, ఏటీఏసీఎంఎస్ లాంగ్‌రేంజ్ క్షిపణులతో దాడి చేసింది. క్రిమియాతో పాటు డాన్బాస్ ప్రదేశాల్లో జరిగాయి. అంతర్జాతీయ గుర్తింపు పొందిన రష్యా భూభాగంపై ఇలాంటి క్షిపణులను వాడనున్నట్లు ఇటీవల అమెరికా, బ్రిటన్ ప్రకటించాయి. రష్యా భూభాగంపై ఇప్పటికే ఏరియల్ వెహికిల్స్‌తో ఉక్రెయిన్ అటాక్ చేస్తోందని, కానీ పశ్చిమ దేశాలకు చెందిన లాంగ్ రేంజ్ క్షిపణులను వాడే సామర్థ్యం ఉక్రెయిన్‌కు లేదని పుతిన్ తెలిపారు. అయితే అలాంటి దాడులు చేయాలంటే, నాటో ఉపగ్రహాల ఇంటెలిజెన్స్ అవసరం ఉంటుందని, ఫైరింగ్ సొల్యూషన్స్ మాత్రం నాటో మిలిటరీ వ్యక్తులు మాత్రమే చేయగలరని పుతిన్ తెలిపారు. ఒకవేళ లాంగ్ రేంజ్ మిస్సైల్స్‌ను వాడితే, అప్పుడు ఆ దేశాలు నేరుగా తమతో యుద్ధానికి దిగినట్లు అవుతుందన్నారు. పశ్చిమ దేశాలు నేరుగా పాల్గొనడం అంటే,అప్పుడు తాము కూడా సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# ఆంధ్రోళ్ల మీద రేవంత్ రెడ్డిది కపట ప్రేమ : హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి

ఎందుకు అంటున్నాంటే.. చిన్నజీయర్ స్వామిని పట్టుకుని ఆంధ్రోడు అని మాట్లాడిన నీచుడు రేవంత్. యాదాద్రి ఆలయ ఆర్కిటెక్చర్ ఆనంద్ సాయిని కూడా ఆంధ్రోడు అన్నాడు రేవంత్ రెడ్డి. కానీ కేసీఆర్ హైదరాబాద్‌లో ఉంటున్న ప్రతి ఒక్కరూ తెలంగాణ బిడ్డలే అని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకున్నాడు. కేసీఆర్ ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోయారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. పీఏసీ చైర్మన్ నియామకం విషయంలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగింది. పీఏసీకి ఎన్నిక జరిగిందని నిన్న రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. అయితే ఆయన ఇది నిన్న ఢిల్లీలో చిట్‌చాట్‌లో చెప్పారు. రేవంత్ రెడ్డితో ఓ సమస్య ఉంది.. చిట్‌చాట్‌లో చెప్పి నేనెప్పుడు అన్న అంటడు. ఎందుకంటే చిట్‌చాట్‌కు వీడియో ఉండదు కదా..? దానికి ప్రూఫ్ ఉండదు. గతంలో ఢిల్లీలో చిట్‌చాట్ చేసి అదానీకి ఓల్డ్ సిటీ అప్పజెప్పిన అన్నడు.. ఈ విషయంపై మేం అసెంబ్లీలో నిలదీస్తే.. పేపర్ వాళ్లు తప్పు రాశారు అని బుకాయించారు. ఇది కూడా నిన్న ఢిల్లీలో చిట్‌చాట్‌లో జరిగిందన్నాడు. పీఏసీ నియామకం ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా జరిగింది. ఒక వేళ నామినేషన్లు ఎక్కువ సంఖ్యలో వస్తే తిరస్కరించాలంటే అసెంబ్లీలో ఎన్నిక జరగాలి. బులెటిన్ ఇచ్చి ఎన్నిక జరిగింది అంటున్నాడు. నోరు విప్పితే అబద్దాలు మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి. రాజ్యాంగం ప్రకారం ఎన్నిక పెట్టాలి కానీ, ఎన్నిక జరగలేదు. ఏ రోటికాడ ఆ మాట మాట్లాడుతున్నడు రేవంత్ రెడ్డి. రేవంత్ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# పోర్ట్ బ్లెయిర్ ఇకనుంచి శ్రీ విజయపురం..
# ప్రకటించిన అమిత్‌షా

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అండమాన్ నికోబార్ ఐలాండ్స్ రాజధాని నగరమైన పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయ పురం గా మార్చింది. పురాతన శ్రీ విజయ సామ్రాజ్యం స్ఫూర్తి, ఆ ప్రాంతంతో ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలకు గౌరవం కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. వలస పాలకుల ముద్ర నుంచి దేశానికి విముక్తి కల్పించాలనే ప్రధాన నరేంద్ర మోదీ విజన్‌కు అనుగుణంగా పోర్ట్ బ్లెయిర్ పేరును 'శ్రీ విజయం పురం'గా మారుస్తూ ఈరోజు నిర్ణయం తీసుకున్నామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (%ూఎ& సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.

### బీజేపీకి బిగ్ షాక్.. కాంగ్రెస్‌లో చేరిన ఓబీసీ కీలక నేత

అండమాన్ నికోబార్ దీవులకు మన స్వాతంత్ర్య పోరాటంలో, చరిత్రలో సుస్థిర స్థానం ఉందని, ఒకప్పుడు చోళ సామ్రాజ్యం 'నావికా స్థావరం' (నేవల్ బేస్)గా ఈ ఐలాండ్ ప్రాంతం సేవలందించిందని, ఈరోజు మన దేశ వ్యూహాత్మక, అభివృద్ధి ఆకాంక్షలకు అనుగుణంగా కీలక స్థావరం నిలిచిందని అమిత్‌షా అభివర్ణించారు. మన త్రివర్ణ పతాకాన్ని తొలుత ఇక్కడే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎగురవేశారని, దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన వీర సావార్కర్ వంటి పలువురు యోధులు ఇక్కడి జైలులో ఉన్నారని అమిత్‌షా గుర్తుచేశారు.

# పవన్‌కల్యాణ్ సినిమా ఆర్టిస్టు..
# చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ : వైఎస్ జగన్ ఎద్దేవా

మొదటి పేజి తరువాయి

ప్రయత్నిస్తున్నారని విమర్శించారు . అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు గ్లోబల్‌కు తమ్ముడు అవుతారని విమర్శించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన పవన్‌కల్యాణ్ కు పాలన గురించి ఏమీ తెలియదని ఆయన సినిమా ఆర్టిస్ట్ అయితే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అని ఎద్దేవా చేశారు. ఏలేరు రిజర్వాయర్ కింద వరదలొస్తాయని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయలేదని పేర్కొన్నారు. రిజర్వాయర్ మేనేజ్‌మెంట్‌ను పట్టించుకోలేదని, ఇది ప్రకృతి సృష్టించిన విలయం కాదని , మ్యాన్‌మేడ్ ఫ్లడ్ అని అన్నారు. ప్రభుత్వం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందని, ప్రజల పట్ల మానవత్వం చూపడం లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రైతులకు రైతుబీమా, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్ కారణమంటూ జగన్ నామాన్ని జపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బాధితులను ఆదుకోవడంతో ప్రభుత్వం కేవలం ఫొటోలకే పరిమితమైందని ఆరోపించారు. చంద్రబాబు మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు.

# లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో
# శ్రీశైలం దేవస్థానానికి చోటు..

మొదటి పేజి తరువాయి



డాక్టర్ ఉల్లాజి ఇలియాజర్ ధ్రువీకరణపత్రాన్ని అందజేశారు. శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, ప్రధానాలయ విస్తీర్ణం, ప్రధానాలయం చుట్టూ ఉన్న అరుదైన శిల్పప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు తదితర అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. పరిపాలనా కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ ధ్రువీకరణపత్రం అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైల క్షేత్రానికి చోటు లభించడం సంతోషం కలిగిస్తుందన్నారు. క్షేత్ర ప్రత్యేకతల కారణంగా అండన్ వరల్డ్ రికార్డ్స్ జాబితాలో సంస్థవారు శ్రీశైలాన్ని చేర్చినట్లు తెలుస్తుందన్నారు. దేవస్థానం ఈవో పెద్దిరాజు శ్రీశైలక్షేత్ర ప్రత్యేకతలను వివరించారు. క్షేత్రం భూమండలానికి నాభిస్థానంగా పేరొందిందని.. అదేవిధంగా శ్రీశైలక్షేత్రంలో పుణ్యతీర్థాలు, సహజ జలధారలు మొదలైనవన్నీ క్షేత్ర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం సంస్థ సంయుక్త కార్యదర్శి ఉల్లాజి ఇలియాజన్ మాట్లాడుతూ క్షేత్ర విశేషాలు, క్షేత్రంతో ముడిపడివున్న అరుదైన అంశాలు మొదలైనవాటి కారణంగా శ్రీశైలాలయాన్ని వరల్డ్ బుక్ జాబితాలో చేర్చినట్లు తెలిపారు

# చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి

మొదటి పేజి తరువాయి



శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ బస్సు పలమనేరు నుంచి చిత్తూరు వైపునకు వెళ్తుండగా మొగిలి ఘాట్ వద్ద అదుపుతప్పింది. దీంతో ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీని ఢీకొట్టింది. ఆ తర్వాత రెండు వాహనాలు మరో టెంపోపైకి దూసుకెళ్లటంతో ప్రమాద తీవ్రత పెరిగింది. అయితే స్పాట్‌లో ఆరుగురు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఇద్దరు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలుస్తోంది. లారీలో ఇనుప చువ్వలు ఉండటంతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఆ దారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన వారిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. మృతుల కుటుంబాల రోదనలతో ఆసుపత్రి వద్ద విషాదకర వాతావరణం ఏర్పడింది. రోడ్డు ప్రమాదంపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

సీఎం సంతాపం..

మొగలి ఘాట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గురించి సీఎం చంద్రబాబు అధికారులను ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. సహాయక చర్యలు, బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా..

మొదటి పేజి తరువాయి




శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. "శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలనుకుంటున్నారు. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి పాఠాలు చెప్పడం కాదు. తెలంగాణలో ఏం జరుగుతుందో చూడాలి. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పార్టీ ఫిరాయింపులు జరిగాయి. పీఏసీ చైర్మన్ నియామకం కూడా అలాగే జరిగింది. మీరు మాపై విసిరే రాళ్లే అధికారంలోకి బీఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ స్వామిని, యాదాద్రి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అని రేవంత్ అన్నారు. మరి దానికి ఏమని సమాధానం చెబుతారు. పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా ఇది జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో నీ పెత్తనం ఏంటని అరికెపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్పా? సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు. ముందు రెచ్చగొట్టింది గాంధీ. ఆయనకు చెప్పిన సమాధానం అది"అని హరీశ్ రావు తెలిపారు. గురువారం జరిగిన తొక్కిసలాటతో తనకు భుజం నొప్పి మొదలైందని.. డాక్టర్లు ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ సూచించారని హరీశ్ వివరించారు.

# సాధారణ విపత్తులా ఈ విపత్తును చూడకండి..

మొదటి పేజి తరువాయి



ఉదారత చూపాలని సీఎం కోరారు.వరద నష్టాలపై అంచనాల కోసం ఏర్పాటైన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది.అనంతరం నేడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమైంది.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చిన ఈ విపత్తును సాధారణ విపత్తులా,గతంలో వచ్చిన వరదల్లా చూడవద్దని అన్నారు.రికార్డు స్థాయి వర్షాలు,ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని కేంద్రం ఉదారంగా ఆదుకునే విధంగా చూడాలని కేంద్ర బృందాన్ని కోరారు.ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగిందని పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారని సీఎం అన్నారు.ప్రాణ,ఆస్థి నష్టంతో పాటు తాగడానికి నీళ్ళ,తినడానికి తిండి లేక ప్రాణభయంతో తీవ్ర క్షోభను అనుభవించారని సీఎం చెప్పారు.ప్రజలను తిరిగి నిలబెట్టేలా కేంద్రం సాయం చేసేలా చూడమని కేంద్ర బృందాన్ని కోరారు.రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదు.గరిష్ఠంగా 11.90 లక్షల క్యూసెక్కుల వరదకు అనుగుణంగా ప్రకాశం బ్యారేజీని నిర్మించారు.మొన్న కురిసిన వర్షాలకు 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది.ఇదే ఇప్పటి వరకు రికార్డు స్థాయి వరద. కృష్ణా నదికి ఒక వేళ 14 లక్షల క్యూసెక్కుల వరద వస్తే పరిస్థితి ఏంటి అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.వరదల్లో ప్రజలు పడిన బాధలు చూసి చలించిపోయాం మంత్రులు,అధికారులు అంతా క్షేత్ర స్థాయిలో ఉండి పనిచేశారు.ప్రజలకు ధైర్యం ఇచ్చేందుకు విజయవాడలోనే ఉండి పనిచేశాం.కలెక్టర్ కార్యాలయాన్ని సచివాలయంలా చేసుకుని పనిచేశాం.సమస్త యంత్రాంగాన్ని రంగంలోకి దించి ప్రజలకు నమ్మకం కల్పించాం.అప్పటికప్పుడు డ్రోన్లు తెప్పించి ఆహారం సరఫరా చేశాం.సహాయక చర్యల కోసం కేంద్ర సాయం తీసుకున్నాం సర్వశక్తులూ వడ్డాం.ఫైరింజన్లు పెట్టి రోడ్లు,ఇళ్లు క్లీన్ చేశాం. ముఖ్యమంత్రి నుంచి చిన్న ఉద్యోగి వరకు క్షేత్ర స్థాయిలో ఉండి వరద సహాయక చర్యలను యుద్దంలా చేపట్టాం.పెద్ద ఎత్తున పంటనష్టం జరిగింది. నష్టపోయిన కౌలురైతులకు సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉంది.రోడ్లు,ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగింది.సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న వరద బాధితులకు,రైతులకు మంచి ప్యాకేజీ ఇస్తే తప్ప తిరిగి కోలుకోలేరు.అందుకే సాధారణ విపత్తులా దీన్ని చూడవద్దు అని కోరుతున్నా అని సీఎం కేంద్ర బృందానికి వివరించారు.

బాధితుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం కనిపించింది..

అనంతరం కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం వరద ప్రాంతాల్లో తమ బృందం జరిపిన పర్యటనకు సంబంధించి తమ అనుభవాలను ముఖ్యమంత్రికి వివరించారు.ఇంత స్థాయి వరదలు,బాధలు అనంతరం కూడా ప్రజలు ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ఉన్నారు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి సాంత్వన చేకూర్చాయి.ఇంత కష్టంలోనూ ప్రజల్లో ఎక్కడా ప్రభుత్వం పట్ల అసంతృప్తి,ఆగ్రహం కనిపించలేదు.తమకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది,సాయం చేస్తుంది అనే నమ్మకం వారిలో ఉంది. డ్రోన్ల వంటి వాటి ద్వారా ప్రభుత్వ సహాకయ చర్యలు ఎంతో వినూత్నంగా సాగాయి.భారీగా పంట నష్టం జరిగింది,మౌలిక సదుపాయాల పరంగా తీవ్రం నష్టం జరిగిందని మాకు క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా తెలిసింది.బుడమేరు వరదల పై ప్రజలు తమ బాధలు చెప్పుకున్నారు.దాదాపు 60 ఏళ్ల తరువాత ఇలాంటి వరదలు వచ్చాయని ప్రజలు మాతో చెప్పారు.ఈ సమస్య నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరారు"అని కేంద్ర బృందం ఈ సమావేశంలో సీఎం కు తమ అనుభవాలు తెలిపింది.తమ పరిశీలనకు వచ్చిన అంశాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి తగు సాయం అందేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని కేంద్ర బృంద అధికారులు తెలిపారు.

# చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ

**చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల**
**పీఎం ఉషా పథకం ద్వారా రూ.ఐదు కోట్లు విడుదల**
**మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, ల్యాబ్‌లు నిర్మాణం**
**ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషితో**
**విద్యార్థులకు తీరనున్న అవస్థలు**




చింతపల్లి, సెప్టెంబరు 13: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ పట్టింది. కేంద్ర ప్రభుత్వం పీఎం ఉచ్చతార్ శిక్షా అభియాన్ ద్వారా రూ.ఐదు కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో కళాశాలలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, ల్యాబ్‌లు నిర్మించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీఈడబ్ల్యూఐడీసీ)కు అప్పగించింది. 2026 నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. చింతపల్లిలో 2008వ సంవత్సరంలో డిగ్రీ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2010వ సంవత్సరంలో 11 గదులతో కళాశాలకు భవనం నిర్మించింది. ఈ గదులు విద్యాబోధనకు, కార్యాలయం, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ కోసం వినియోగిస్తున్నారు. కళాశాలలో బీఎస్సీ కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జూవాలజీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏ ఎకనామిక్స్, హిస్టరీ కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సుల్లో సుమారు 1,200 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. తాజాగా కళాశాలకు ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్సు పీజీ కోర్సు మంజూరు చేసి 30 సీట్లు కేటాయించారు. ఈ ఏడాది నుంచే విద్యా బోధన ప్రారంభించనున్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సరిపడిన తరగతి గదులు అందుబాటులో లేవు. ఒకటి, రెండు తరగతులను కలిసి బోధన నిర్వహించాల్సి వస్తున్నది. విద్యార్థులకు పూర్తి స్థాయిలో ల్యాబ్‌లు అందుబాటులో లేవు. దీంతో కళాశాలకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అవసరమైన నిధులను విడుదల చేసింది.

### అందుబాటులోకి రానున్న అత్యాధునిక సదుపాయాలు

పీఎం ఉచ్చతార్ శిక్షా అభియాన్ ద్వారా విద్యార్థులకు అత్యాధునిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన రూ.ఐదు కోట్లలో రూ.3.5 కోట్లు జీ ప్లస్ వన్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు కేటాయించారు. ప్రస్తుత భవనం ఆధునికీకరణ, మరమ్మతులకు రూ.50లక్షలు, కళాశాలకు అవసరమైన ఫర్నీచర్, పరికరాల కోసం రూ.50లక్షలు, సాఫ్ట్ కాంపోనెంట్స్‌కి రూ.50లక్షలు కేటాయించారు. ఈ నిధులతో ప్రస్తుత భవనంపైన మొదటి అంతస్తులో 11 తరగతి గదులు, ల్యాబ్‌లు, సెమినార్ హాల్, ఇండోర్ క్రీడల విభాగం, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బందికి వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించనున్నారు. అలాగే 30 కంప్యూటర్లతో ప్రత్యేక ల్యాబ్, గ్రంథాలయం అందుబాటులోకి రానున్నది. అలాగే విద్యార్థులకు రక్షిత తాగు నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ నిర్మాణం జరగనున్నది.

### తీరనున్న విద్యార్థుల అవస్థలు

ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి ఫలితంగా విద్యార్థుల అవస్థలు తీరనున్నాయి. ప్రధానంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న వసతి సమస్య తీరనున్నది. నూతన నిర్మాణాలతో సైన్స్ ల్యాబ్‌లు అందుబాటులోకి వస్తాయి. ప్రాక్టికల్స్‌కు అంతరాయం ఉండదు. కళాశాలలో విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో రాణించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి వస్తుండడంతో విద్యార్థులు పోటీ పరీక్షలకు శిక్షణ పొందవచ్చు. డిగ్రీతోపాటు విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ కళాశాలలోనే పొందే అవకాశం ఉంటుంది.

# జగన్ పిటీషన్‌పై విచారణ.. ఏపీ హైకోర్టు సీరియస్

మొదటి పేజి తరువాయి




అమరావతి, సెప్టెంబర్ 13: కొందరు పిటిషనర్లు కోర్టుల సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఏపీ హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ప్రచార వేదికలుగా చేసుకుంటున్నరాంటూ అసహనం వ్యక్తం చేసింది. ఇంప్లీడ్ పిటిషన్‌లో వాడిన భాషపై ఆగ్రహం వ్యక్తం చేసింది. భద్రత పునరుద్ధరించాలని మాజీ సీఎం జగనే నేరుగా కోర్టుకు వచ్చారని.. ఇందులో మూడో వ్యక్తి ఇంప్లీడ్ కావడం ఏంటని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇంప్లీడ్ పిటిషన్‌ను కొట్టేసి.. భారీగా ఖర్చులు విధిస్తామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. జగన్‌కు భద్రత కేసులో ప్రభుత్వ కౌంటర్‌కు రిప్లే వేసేందుకు గడువు కావాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ పిటీషన్‌లో ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా వలీ తాను కూడా ఇంప్లీడ్ అవుతానంటూ పిటీషన్ వేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం.. కోర్టును ప్రచార వేదికలుగా వాడుకుంటున్నారని వ్యాఖ్యానించింది. కోర్టులను క్రీడా మైదానాలుగా భావిస్తున్నారా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది ధర్మాసనం.

## సరిపల్లి గ్రామపంచాయతీ నిధులు 20 లక్షల రూపాయల సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





కొయ్యలగూడెం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామస్తులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి ఘన స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు.. కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణ ప్రారంభోత్సవానికి నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ సీసీ రోడ్ల నిర్మాణ శంకుస్థాపన చేశారు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధితో ముందుకు వెళుతుందని తెలిపారు.. సరిపల్లి గ్రామంలో పంచాయతీ నిధులు 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గత ప్రభుత్వం ఐదు సంవత్సరకాలంలో ఒక్క రోడ్డు నిర్మాణం చేసింది కూడా లేదని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలల కాలంలో సిసి రోడ్లను ప్రారంభించారని గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి తెలుగుదేశం మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ మద్దు తేజ కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ జేష్ట రామకృష్ణ పారేపల్లి రామారావు సరిపల్లి సర్పంచ్ గోపి మండల కమిటీ నాయకులు,కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

## ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాపును తరలించండి : కెవిపిఎస్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : అమరచింత మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న మద్యం షాపును తరలించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ ఎస్. అజయ్ లు మాట్లాడుతూ, నిత్యం ఆత్మకూరు, మరికల్, గద్వాలకు వెళ్లే ప్రజలు ప్రధాన రహదారిపై ప్రయాణించడంతో రోడ్డు పక్కనే ఉన్న వైన్ షాప్ ఉండడంతో బైకులు రోడ్డు పక్కనే నిలుపుకోవడం వల్ల నిత్యం ఏదో ఒకటి ప్రమాదం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న మాదిరి గానే ఊరి చివరన ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అక్కడే ఆ రోడ్డు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లను ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండలనాయకులు విజయ్, మోష, లింగన్న,యశోద, సుమిత్ర, మన్యం రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహానేత నిష్క్రమనం బాధాకరం: సిపిఐ



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి అత్యంత బాధాకరమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ జెండా కట్ట వద్ద సిపిఐ నాయకులతో కలిసి ఆయన సీతారాం ఏచూరికి ఘన నివాళి అర్పించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా విజయరాములు మాట్లాడుతూ సీతారాం ఏచూరి రెండు తెలుగు రాష్ట్రాలకు సుపరిచితుడని అన్నారు. ఆయన విద్యాభ్యాసం మొత్తం హైదరాబాదులోనే కొనసాగిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయనకు విడదీయరాని బంధం ఉందని అన్నారు. ఎస్ఎఫ్ఐ లో కొనసాగుతూ ఢిల్లీకి వెళ్లి రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఆయన పోరాటం నిర్వహించారని అన్నారు. ప్రపంచ దేశాల్లోని కమ్యూనిస్టుల అందరూ ఆయన మరణ వార్త విని దిగ్భ్రాంతి చెందారని అన్నారు. సీతారాం ఏచూరి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ఆయన నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటం నిర్వహించారని అన్నారు. దేశ రాజకీయాలలో తనదైన పాత్ర పోషించి కమ్యూనిస్టు భావజాలాలని దేశవ్యాప్తంగా వినిపించారని అన్నారు. ఆయన మరణం ఆ పార్టీకి తీరని లోటని ముఖ్యంగా దళిత, బహుజన, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్యాంసుందర్, రవీందర్, కుతుబ్, మల్లేష్, సౌలు, ఇబ్రాయిల్ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు




అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అమరచింత మండల కార్యదర్శి జి ఎస్ గోపి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద సీతారామయ్యచూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జియస్ గోపి నాయకులు బి.వేంకటేష్ , రమేష్ అజయ్ , మాట్లాడుతూ 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరారు. అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ విద్యార్థి నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయన ఆశయాలు కొనసాగిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతోపాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారు. సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడ్డుకోవడాన్ని ఏచూరి సమర్థిస్తారు. ప్రజాస్వామ్యబద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొంటారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు టి.రాఘవేంద్ర, శ్యాంసుందర్ ,బుచ్చన్న ,నర్సింహా , వేంకటేష్, రవి ,బాలకృష్ణ, కర్ణాకర్, రాఘవ ,పయాజ్, తిరుమల శ్రీను,మొబైల్ షాప్ మల్లేష్ ,వంశి ,పందు ,మెహన్ కాకి శ్రీను, కుర్మన, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో సీఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్....



రామగుండం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మూతపడే దశకు చేరుకున్న 62. 5 మెగావట్ల బి- థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో స్థానికులలో ఉపాధి ఆశలు మొద లయ్యాయి. ఈ మేరకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్లాంట్ ఏర్పాటు విషయంలో గత కొంతకాలం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావడంతో గత నెల 31న. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ పలువురు నేతలు ప్లాంటును సందర్శించారు. పాత ప్లాంటు స్థానంలో 1,800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్లాంట్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలపై డైరెక్టర్లు, ఇంజనీర్లు పాల్గొని ప్లాంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీంతో రానున్న రోజుల్లో కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక అడుగు పడినట్లు అయింది. దీంతో పవర్ ప్లాంట్ కు సంబంధించి అన్ని రకాల వనరులు స్థలం, నీరు, బొగ్గు, రవాణా తదితరుల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జెన్ కో ఆధ్వర్యంలో కానీ సింగరేణి సారథ్యంలో గాని పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సీఎంను కోరారు. ప్లాంటు ఏర్పాటు వల్ల భవిష్యత్తులో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అంతే కాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రామగుండం లో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి కలసి కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు రామగుండంలో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి కోరారు. మెడికల్ కాలేజ్ లో మరిన్ని సకల సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్, ఫిజియోథెరపీ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు. తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇక్కడున్న పారిశ్రామిక కాలుష్యం నేపథ్యంలో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అధునాతన సౌకర్యాలతో వైద్య సదుపాయం అందిస్తే కార్మిక కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల



జూలపల్లి, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలంలోని, వెంకట్రావుపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసిన స్పెషల్ ఆఫీసర్ వెంకటశివ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు ఓటర్ లిస్ట్ లో పేర్లు గాని, ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే, సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నేరేడుకొమ్మ సాగర్ రావు, కరోబర్ రేచవేని ఆంజనేయులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

### గ్రామ స్థాయి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేస్తామని దాని సభ్యత్వ నమోదు కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మక్తల్ నియోజకవర్గం లో 50 వేల సభ్యత్వం టార్గెట్ గా కార్యకర్తలు పనిచేయాలని గ్రామస్థాయి నుండి బిజెపిని బలోపేతం చేసి రానున్న రోజుల్లో బిజెపిని తిరుగులేని శక్తిగా మార్చాలని రాబోయే సంస్థ గత ఎన్నికల్లో గ్రామాలలో సర్పంచులు వార్డు సభ్యులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ,మున్సిపల్ కమిషనర్లు, మొత్తం బిజెపి పార్టీ నుండే గెలవాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో నారాయణపేట జిల్లా సభ్యత్వ నమోదు వనపర్తి జిల్లా కో కన్వీనర్ అశోక్ కుమార్ మండల కన్వీనర్ ఎల్లన్న మండల కో కన్వీనర్, ఆంజనేయులు, వెంకటేష్,విష్ణు వర్ధన్ రెడ్డి ఆత్మకూరు రూరల్ ప్రెసిడెంట్ , మెర్వ రాజు ఆత్మకూరు రూరల్ ఇంచార్జి కాంబాలాపురం రాము బీజేపీ నాయకులు జె. శ్రీనివాసులు, ఇట్టి కార్యక్రమం లో నాగరాజ్, బాలరాజ్, భరత్, నవీన్, మహేష్, రవి, నరేష్, జాను, దశరత్, బంగ్లా కురుమన్న, మండ్ల నాగరాజు, శివ రామ కృష్ణ, లక్ష్మణ, మాసన్న,నర్వ మండల నాయకులు,యాదవ రెడ్డి ,విజయ్ రామ్ మీసాల అశోక్ తదితరులు బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి హేమమైన చర్య...

-శాంతి భద్రతలను కపాడటంలో రెవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం....

-శాసనసభ్యున్నిపై జరిగిన దాడికి రెవంత్ రెడ్డి క్షమపణ చేప్పాలి...

-రామగుండం మాజీ శాసనసభ్యులు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్....



రామగుండం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి హేమమైన చర్య. శాంతి భద్రతలను కపాడటంలో రెవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయ్యిందని ,శాసనసభ్యున్నిపై జరిగిన దాడికి సిఎం రెవంత్ రెడ్డి క్షమపణ చేప్పాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తు గోదావరి బిడ్జిపై మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధ్వర్యంలో... బిఆర్ఎస్ శ్రేణులు రస్తరోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అరికపూడి గాంధీ అనుచరులను వెంట వేసుకొని తోటి ఒక శాసనసభ్యుడిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. నేను కాంగ్రెస్ లో చేరలేదు ఇంకా బి అర్ ఎస్ పార్టీలోనే ఉన్న అన్న అరికపూడి గాంధీ మాటలకు... కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. శాంతియుతంగా రేపు ఉదయం అరికపూడి ఇంటికి వెళ్లి ఇంటిపై బి అర్ ఎస్ జెండా పార్టీ జెండా ఎగుర వేయడానికి,మెడలో కండువా వేసుకోవడానికి ఉన్న అడ్డు ఏమిటని ప్రశ్నించారు.పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికపూడి గాంధీ, చేరిన మిగతా ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలో పోటీ చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో న్యాయస్థానంలో, ప్రజాకోర్టులో మీకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్



గుండాలు దాడి చేస్తున్నా కూడ చూస్తు నివారించక పోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని, ఇది ప్రజా పాలన కాదు పోలీస్ గుండా పాలన సాగుతుందని నిరసనలు కూడ తెలుపకుండా అరెస్ట్ చేసి జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసారని తెలిపారు .అరెస్ట్ ఆయున వారిలో పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, కృష్ణవేణి, గాదం విజయ, గుంపుల లక్ష్మి, సంద్యారెడ్డి, స్వప్న, తిరుమల, లింగాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ప్రశాంత్.శ్రావణ్, బొబ్బిలి సతీష్ లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమ అరెస్టులపై తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపిటిసి బండారి రజిత చేరాలు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : న్యాయం కోసం పోరాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ పై తీవ్రంగా ఖండించిన తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టి సీతంపేట గ్రామ మాజీ ఎం పి టి సి బండారి రజిత చేరాలుఇదేనా ప్రజా పాలన అంటే సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులను బలవంతంగా అక్రమ అరెస్టు చేసిన పోలీసులు వారిని వెంటనే విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు న్యాయం గా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ఇలా అరెస్ట్ చేయడం సిగ్గుచేటు మీరు ఎంత అణగదొక్కాలని చూస్తే ఉద్యమంలా అంత పైకి తిరిగి వస్తాం.ఇలా న్యాయ బద్ధంగా శాంతియుతంగా నిరసన తెలుపడం కూడా తప్పేనా. మాజీ మంత్రి అని కూడా గౌరవం లేకుండా ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటు. తెలంగాణ లోని ప్రతి అంగుళాన్ని మీ దూర్మార్గ పాలనా నుంచి కాపాడుకుంటాం ఇంతటి దూర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు ముందు చాలా తీవ్రమైన పరిణామాలు ఎదురుకోవాల్సి ఉంటుంది. అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని మాజి ఎం పి టి సి రజిత చేరాలు పేర్కొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవం,మీలాద్ ఉన్ నబి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

-ఎవరైనా అల్లర్లు సృష్టించి,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గణేష్ నిమజ్జనం,మిలాద్ ఉల్ నబీ పండుగల నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ...ఉత్సవ కమిటీ ప్రతినిధులు అధికారులకు, పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.పండుగల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం,మీలాద్ ఉన్ నబి వేడుకల ను జరుపుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి అని అన్నారు.శాంతి కమిటీ సభ్యులు పరస్పరం సహకరించుకోవడం అభినందించ దగ్గ విషయం అన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పరస్పర సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని, అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, పవన్ కుమార్ ఆర్డీవో మహేశ్వర్, శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు ఈనెల 21 వరకు అవకాశం

### డిపిఓ సురేష్ కుమార్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :ఓటరు జాబితాలో తమ పేర్లు సవరించుకునేందుకు ఈనెల 21 వరకు అవకాశం కల్పించినట్లు వనపర్తి జిల్లా డిపిఓ సురేష్ కుమార్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆయన అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 వరకు ఓటర్లు తమ పేర్లలో తప్పొప్పులను సవరించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఓటర్లు తమ పేర్లను సవరించుకునేందుకు ఎంపిడిఓ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 19న అఖిలపక్ష పార్టీల నాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 28న ఓటర్ తుది జాబితా విడుదల చేస్తామని డిపిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నరసింహులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ కార్యక్రమాన్నిప్రారంభించిన బీజేపీ ఎస్సీ మొర్చా జిల్లా ఇన్చార్జి డా: జాడి రామరాజు నేతలి



సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :శుక్రవారం రోజున హన్మకొండ జిల్లా కేంద్ర వడ్డే పల్లి చౌరస్తా లో బీజేపీ జిల్లా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో ఎస్ సి మోర్చా జిల్లా ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా దళితమోర్చా హన్మకొండ జిల్లా హాజరై బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో డివిజన్ కు 500సభ్యత్వం లు మండలానికి 500వందల సభ్యత్వంలు చేపించాలి అని పిలుపు నిచ్చారు అదేవిదంగా తెరాస కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత హామీలు ఇచ్చి హమాలు చెయ్యకుండా రాజకీయ డ్రామా మొదలు పెట్టారని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు మేధావులు తెరాస ఉనికి కోసం పోరాటం చేస్తు ప్రజలను రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూస్తున్నాదాని అన్నారు అదేవిదంగా బీజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో సభ్యత్వం కార్యక్రమం విజయవంతం చెయ్యాలని అన్నారు ఈ సమావేశం లో ఎస్సీ మొర్చ జిల్లా ఎస్సీ మొర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిలు నల్ల రమేష్, బరిగేలా పినాకర్ బాబు,బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు, కార్యకర్తలు.పాల్గొన్నారు

## ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటు....

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....




రామగుండం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పేద, కార్మిక వర్గాలకు తీరని లోటని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఎమర్జెన్సీ సమయంలో హక్కుల కోసం బలంగా పోరాడారని గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకొచ్చారని తెలిపారు. ఆయన ప్రతీ అడుగు పేదలు, పీడితులు, కార్మికుల పక్షాన వేశారని తెలిపారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి సమతా సైనిక దళ్ పక్షాన సానుభూతి వ్యక్తం చేశారు.

## హసన్ పర్తి ఎంజెపిఎస్ స్కూల్లో పిల్లలకు కొత్త చట్టాలపై అవగాహన సదస్సు





హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలం లో గల స్కూల్లో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐ లు దేవేందర్, రవి, సిద్దయ్య మరియు వారి సిబ్బంది, పిల్లలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే నష్టాలు గురించి, కొత్త చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఎస్ హెచ్ ఈ, టి.ఈ.ఏ. ఎం.ఎస్ యొక్క ప్రాముఖ్యత,100 నెంబర్ యొక్క ప్రాధాన్యత, సైబర్ నేరాలపై అవగాహన 1930,సోషల్ మీడియాను ఏ విధంగా ఉపయోగించుకోవాలి వాటి వల్ల జరిగే లాభాలు గురించి నష్టాలు గురించే చైల్డ్ మ్యారేజెస్, సూసైడ్, సీసీ కెమెరాలు ఉపయోగం మొదలగు విషయాల గురించి అవగాహన చేయడం జరిగింది.

## పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా పోలీసుల నిర్బంధంలో దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి, మాజీ మంత్రులు అరెస్టులు,నిర్బంధాలు, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ క్రమంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా అని పోలీసులను ప్రశ్నించారు.పార్టీ కార్యాలయంలోకి వచ్చేవారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని, పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపు పోలీసులకు,పార్టీ శ్రేణులకు వాగ్వాదం జరిగింది.

## నేటి నుండి ఈనెల 20 వరకు జాతీయ హిందీ భాష వారోత్సవాలు

### హిందీ అధ్యాపక్ మంచ్ వ్యవస్థాపక అధ్యక్షులు అక్తర్ పాషా



ఆత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : సెప్టెంబరు 14న జాతీయ హిందీభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి నుంచి 20 వరకు జాతీయ హిందీ భాషా వారోత్సవాలు జరుగుతాయని హిందీ అధ్యాపక్ మంచ్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు అక్తర్ పాషా ,అలీం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో హిందీ భాష ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ పద్యాలు , చిట్టి కవితలు, వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామన్నారు. దేశ ఐక్యతకు ,వికాసానికి హిందీభాష కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ వారోత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి చొరవతో క్రీడాకారుడు వంశీకి లక్ష ఆర్థిక సాయం అందచేసిన లిసిని యుస్పోర్ట్స్ యాప్ వ్యవస్థాపకురాలు పట్నం అనూషా రెడ్డీ



ఎటపాక సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకం తీసుకురావడం జరిగింది. వచ్చే నెల 4వ తారీఖు నుండి 13వ తారీఖు వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీ లో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ నుండి భారత్ దేశానికి ఎంపిక అవ్వడం జరిగింది.సౌత్ ఆఫ్రికాలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు రాను పోను ఖర్చులకు 1,60,000 చెల్లించవలసి ఉన్నది. రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. అంతేకాకుండా భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి తో ఫోన్లో మాట్లాడటంతో పాటు, ఏమ్మెల్యే సిఫార్సు లెటర్ కూడా శివసేనా రెడ్డి ఇవ్వడం జరిగింది. దీంతో స్పందించిన శివసేనా రెడ్డి చొరవతో, లేసినియుక్రీడా యాప్ వ్యవస్థాపకురాలు పట్నం అనూష రెడ్డి మేడం స్పందించి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడల్ వంశీకి లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా , చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్ , వీసీ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి సమక్షంలో ఈ చెక్కును అందజేయడం జరిగింది.పట్నం అనుషా రెడ్డీ పట్నం మహీందర్ రెడ్డీ దగ్గరి బంధువు అవ్వటం విశేషం.ఈ ఆర్థిక సహాయం అందించినందుకు అనూష రెడ్డి మరియు స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మరియు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ధాన్యం రైతులను మోసం చేసిన దళారి పట్టించుకోని అధికారులు మాకు ఆత్మహత్యలే దిక్కు అంటున్నారు రైతులు



పోలవరం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : పోలవరం, సెప్టెంబర్-13, పోలవరం మండలంలోని పాత పట్టిసీమ గ్రామానికి చెందిన పలువురు రైతులు ధాన్యం దళారి చేతిలో మోసపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన పదిమంది కౌలు రైతులు పోలవరం గ్రామానికి చెందిన ఓ దళారికి ధాన్యం విక్రయించినట్లు తెలిపారు. ఈ ధాన్య మొత్తానికి రూ 16.00 లక్షలు రూపాయలు సదరు దళారి ఇవ్వాలని రైతులు వాపోయారు. ఈ ధాన్యాన్ని 2023వ సంవత్సరం జనవరిలో అమ్మినట్లు తెలిపారు. ధాన్యం అమ్మి సంవత్సరం దాటుతున్న సదరు దళారి ఒక్క పైసా కూడా ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. తామంతా కౌలు రైతులమని, వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామన్నారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక, ఒక పక్క కుటుంబ పోషణ చేయలేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. దళారికి నుండి తమకు రావలసిన సొమ్ములు రాకపోతే ఆత్మహత్య తప్పదని కన్నీటి పర్యంతం అయ్యారు. దళారి చేతులో మోసపోయిన వారిలో వీరపరాజు ధర్మరాజు, వీరపరాజు వీరరాఘవులు, సిరవరపు వెంకటరమణ, అంది రాంబాబు, పట్టపగలు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : శేరిలింగంపల్లి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అపస్మారుక స్థితిలో పడి ఉండటాని చూసినా స్థానికులు ఆ వ్యక్తి మరణించాడు అని తెలుసుకుని చందానగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకుని అపస్మానుక స్థితిలో మరణించి ఉన్న వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 13.9.2024 ఉదయం 09.50 గంటలకు చందానగర్ ప్రధాన రహదారి వద్ద సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైంది. అతను అపస్మారక స్థితిలో ఉన్నాడు, వెంటనే మేము అతని ముఖం మీద నీరు చల్లాము, కానీ అతను మేల్కొనలేదు మరియు అతను అప్పటికే చనిపోయాడు. తరువాత మేము అతని ప్యాంటు జేబులో అతని వివరాల కోసం శోధించాము, కానీ వెంటనే ఎటువంటి ఆధారాలు కనుగొనబడలేదు. పైన పేర్కొన్న గుర్తుతెలియని చనిపోయిన వ్యక్తి బ్లాక్ కలర్ జీన్స్ మరియు బ్లాక్ కలర్ సెక్స్ షర్టును ధరించి ఉన్నాడు మరియు అతని శరీరంపై ఎటువంటి గాయాలు లేవు మరియు అతని వెనుక రెండు టాబ్లెట్లు కూడా ఉన్నాయి. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి తదుపరి విచారణ నిమిత్తం కేసు నమోదు చేశాము,,

## అన్నదాన కార్యక్రమానికి ఆయుర్వేద వైద్యులుజమాల్ ఖాన్ బియ్యం వితరణ.



ఎటపాక సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో రెండు వేరు వేరు వీధుల్లో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవా కార్యక్రమానికి గాను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమానికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్వింటాల్ బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీ వారికి అందజేయడం జరిగింది. సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దైవం ఒకటే అందరూ సుఖశాంతులతో ఉండాలని శాంతిభద్రతలను కాపాడుకోవాలని సోదర భావాన్ని పెంపొందించుకోవాలని అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణం లో జరిపించాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రాచూరి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ ఎటపాక బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో రెండు వేరు వేరు వీధుల్లో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవా కార్యక్రమానికి గాను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమానికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్వింటాల్ బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీ వారికి అందజేయడం జరిగింది. సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దైవం ఒకటే అందరూ సుఖశాంతులతో ఉండాలని శాంతిభద్రతలను కాపాడుకోవాలని సోదర భావాన్ని పెంపొందించుకోవాలని అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణం లో జరిపించాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రాచూరి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ ఎటపాక బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మౌంట్ ఫోర్ట్ పాఠశాల రజితో తో వేడుకలు

రేపల్లె సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : రేపల్లె లోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల 25 సంవత్సరాల రజతోత్సవాన్ని పురస్కరించుకొని గత రెండు రోజులుగా మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు రేపల్లె మండల పరిసర ప్రాంత పాఠశాలల విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, సాహిత్య మరియు క్రీడా విభాగముల నందు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మొట్టమొదటిగా కరస్పాండెంట్ మిత్రులకు వారి యొక్క అంచలమైన మద్దతునకు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు స్వాగతం తెలియజేసినారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విలువలు, క్రమశిక్షణ, సమగ్ర ఎదుగుదలను రూపొందించుకోటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. వారి యొక్క అవిశ్రాంత కృషికి మరియు అంకితభావం కీలకమైందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మౌంట్ ఫోర్ట్ సిల్వర్ స్పార్క్-25 విద్యార్థుల తమ యొక్క ప్రతిభను పెంపొందించుకోవడానికి ఒక గొప్ప వేదికగా ఉంది, ఇక్కడ విద్యార్థులు సాంస్కృతిక, సాహిత్య మరియు క్రీడల నందు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ రెండు రోజులు జరిగిన అంతర్ పాఠశాలల పోటీలు ప్రతిభ కనబరచడమే కాకుండా పట్టుదల ఉత్సాహం టీం స్పిరిట్ స్ఫూర్తితో కూడిన ఏకాగ్రత ఎవరినైనా విజేతలను చేయగలరు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి, సర్టిఫికెట్, మెడల్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు ...

## ఆర్కే పూడి గాంధీ దిష్టి భోమ్మ దహనం బి ఆర్ స్ పార్టీ నాయకులు,



పటాన్చెరు నియోజకవర్గం, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గౌరవ బి ఆర్ స్ పార్టీ యూవత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆర్కే పూడి గాంధీ ఇంటి కి వెళ్లి బి ఆర్ స్ పార్టీ కండువా కాపాడానికి పిలుపు ఇస్తే మా ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, నాయకులు, కార్యకర్తల ఎక్కడికి అక్కడ అరెస్ట్ చేసి లాఠీ ఛార్జ్ చేయడం తీవ్రంగా కండిస్తూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పైన నిన్న ప్రభుత్వం సహకారం తో దాడి చేయడం, సిగ్గు చేటు ఇలాంటి అరెస్ట్ లు బి ఆర్ స్ పార్టీని నాయకుల ఏమి చేయలేవు, అని తెలుపుతూ జిన్నారంలో ఆర్కే పూడి గాంధీ దిష్టి భోమ్మ దహనం చేయండం జరిగింది, ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ , బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్,ఆధ్వర్యంలో నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్,నరేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు బాలు,గణేష్, మీట్టు, సురేష్,మహేష్, జీతూ, శ్రీకాంత్, ప్రణీత్, హామర్ సింగ్, మధు గౌడ్, ఆదర్శ, అరవింద్, మహేందర్ వర్మ,అజయ్, లతిప్, ఏసు తదితరులు పాల్గొన్నారు,

## గణేష్ ని నిమజ్జనంలో తీసుకోవలసిన జాగ్రత్తలు డీజేలు పెట్టకూడదు సీఐ చేరాలు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండల కేంద్రంలో గల ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్లో రాబోవు గణేష్ నిమజ్జన కార్యక్రమం తేదీ:16.09.2024 గురించి అన్ని శాఖల అధికారులు తో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి మీటింగ్ లో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు ఎస్సైలు దేవేందర్, రవి, సిద్దయ్య, ఎమ్మార్వో హసన్ పర్తి,ఎంపీడీవో హసన్ పర్తి, ఎంపీ ఓ, ఇరిగేషన్ శాఖావారు వివిధ గ్రామాలకు సంబంధించిన గ్రామ సెక్రటరీలు మరియు ఇతర సిబ్బంది అందరూ కూడా నిమజ్జన కార్యక్రమం కు చేయవలసిన ఏర్పాట్ల గురించి మాట్లాడుకోవడం జరిగింది. నిమజ్జనం రోజు ఏర్పాటు చేయవలసిన లైటింగ్ చెరువుల దగ్గరికి ఉండబడిన రోడ్ల మొదలగు విషయాలు చర్చించడం జరిగింది. అదేవిధంగా నిమజ్జనం రోజు ఎటువంటి డీ.జే లు పెట్టకూడదని చెప్పడం జరిగింది.ద



## వరద బాధితులకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ





వేలేరుపాడు సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామస్తులకు శుక్రవారం నాడు స్థానిక అధికారులు,కూటమి నాయకులు 25 కేజీల బియ్యం,కేజీ పామాయిల్,పంచదార,కంది పప్పు, టమాటాలు, పచ్చిమిర్చి, దోసకాయలు, దొండకాయలు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ తరచూ గోదావరి వరదలు వచ్చి పనులు లేకుండా ఉంటున్నారు.కావున కూటమి ప్రభుత్వం వీరికి అండగా ఉన్నదని,గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చూస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంకోట కూటమి నాయకులు, కొవ్వాల క్రాంతి కుమార్,అమరవరపు వెంకన్న, శావిలి సుభాస్ చంద్రబోస్, శావిలి శివ,ముదిగొండ రామకృష్ణ,యనగంటి వెంకటరావు, కొవ్వాల శివ ప్రసాద్,మద్దినసెట్టి వెంకన్న బాబు, కొవ్వాల రమణయ్య, యతం సుబ్బారావు, దార కిరణ్,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అహంభావంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : హైదరాబాద్ అభివృద్ధి అందరి సహకారం తోనే సాధ్యం అయింది.ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీసే కుట్ర చేస్తున్న ఎమ్మెల్యేలు, దయచేసి ప్రజా సమస్యలపై పోరాడండి కానీ ఇలా చిల్లర రాజకీయాలు చేయవద్దు అని విజ్ఞప్తి చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, గత ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్ల అప్పును తీరుస్తునే,రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి సహరించాలి కానీ,సొంత ఇమేజ్ పెంచుకోవడానికి ఇలాంటి కించపరిచే మాటలు మాట్లాడం చాలా సిగ్గు చేటు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏనాడు ఇలాంటి సంఘటలను చూడలేదు అని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉన్న శాంతి భద్రతల గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని అడిగారు. ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సబబు కాదని,ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు,అందరి సహకారంతోనే ఈరోజు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని సొంతం చేసుకుందని, మహిళలను అవమానిస్తూ,సంఘ విద్రోహ శక్తిగా మారుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తక్షణమే రాష్ట్ర ప్రజలకు,మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీని రెండు దఫాలు గెలిపిస్తే,తెలంగాణ ప్రజలను ఆగం చేసి,దోచుకు తిన్నారు.మీ అహంకారాన్ని అణచివేయడానికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.అధికారం పోతే ఇంత దిగాజరిపోవాలా,మీ ఓటమిని అంగీకరించకుండా ఇంకెన్నాళ్ళు ఈ నాటకాలు, ఇకనైనా ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రజలు ఏర్పరుచుకున్న ప్రజా ప్రభుత్వం పై బురద జల్లడం మానేసి,మీరు చేసిన తప్పులకి ప్రాయశ్చిత్తం చేసుకోండి అని తెలిపారు. ఏమేం తప్పులు చేశారో తెలుసుకుని సరిదిద్దుకోవాలి కానీ.మీ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి,మిమ్మల్ని మీరు సమర్థించుకోవడానికి ఇలాంటి కారణాలు చెప్పి దుష్ప్రచారం చేయడం నిజంగా హాస్యాస్పదం అని అన్నారు..

## నేడు పెదనందిపాడు మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేత



కాకుమాను సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : మండల లోని వరగాని సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వరగాని, అబ్బినేనిగుంటపాలెం, గొరిజవోలు గుంటపాలెం,రావిపాడు, గోగులమూడి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎ ఇ బి.వీరాం జనేయులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం 09-00 గంటల నుంచి మధ్యాహ్నము 02-00 గంటల వరకు విద్యుత్ లైన్ ల మరమ్మత్తులు మరియు ట్రీ కటింగ్ పనుల నిమిత్తం విద్యుత్ నిలిపి వేయబడును అన్నారు. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరడమైనది అన్నారు.

## రోగికి సీఎం రిలీఫ్ ఫండ్ 17 లక్షలు అంద జేత



రేపల్లె సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు శుక్రవారం మండలంలోని కాట్రగడ్డ గ్రామంలో అస్వస్థకు గురైన ఉయ్యూరు వెంకట నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుందో సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించినట్లు ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా మంత్రి అనగాని సోదరుడు శివప్రసాద్ మండలం చాట్రగడ్డ గ్రామానికి చెందిన వూయ్యూరు వెంకట నాగేశ్వరరావు, అనారోగ్యంతో బాధపడున్నా సందర్భంగా మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ చొరవతో వైద్య ఖర్చులు కొరకు అవసరమగు 17,00,000 లెటర్ ను నాగేశ్వరరావు కి అందచేశారు ఈ కార్యక్రమంలో చాట్రగడ్డ సర్పంచ్ వూయ్యూరు గంగాధర్, వాకా శ్రీనివాసరావు, జొన్న వాసు, జొన్న రామస్వామి, మొర్ల అంజయ్య లు పాల్గొన్నారు...

## అనంత అర్బన్ బ్యాంక్ చైర్మన్ ను అభినందించిన ఆకుల బాబు



నార్పల సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : అనంత అర్బన్ బ్యాంక్ ను అభివృద్ధి పథంలో నడిపి, బ్యాంకు సేవలను సామాన్య ప్రజానీకానికి చేరువ చేయడంలో విశేష కృషి చేసిన బ్యాంకు చైర్మన్ జేవెల్ మురళిని నార్పల మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు శుక్రవారం సత్కరించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి కృషి అభినందనీయమని ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ ,బాబు, ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు పొన్నూరు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత.



పొన్నూరు సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం,మండల పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ ఎం. శ్రీనివాసరావు ,ఏ ఈ ఎం. వెంకటనారాయణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు మరమ్మత్తులు, చెట్లు నరికివేత పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని వారు కోరారు.

## దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరం



నార్పల సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని ఆర్డిటి సంస్థ కార్యాలయంలో శ్రీ లక్ష్మీ దివ్యాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి నార్పల ప్రభుత్వ వైద్యశాలకు చెందిన డాక్టర్ నదియా హాజరై వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరానికి 22 గ్రామాల నుండి 52 మంది దివ్యాంగులు హాజరై వైద్య సేవలను పొందారు. కార్యక్రమంలో ఆర్డిటి ఎస్టిఎల్ కిష్టయ్య, ఏటీఎల్ రామాంజనేయులు, జీవో శ్రీనివాసులు, మహిళ నెట్వర్క్ సభ్యులు అరుణమ్మ, కుమారి, మహేశ్వరి, మండల సమాఖ్య ప్రెసిడెంట్ అమీర్, ప్రసాద్, గంగా నాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ ప్రగతి విద్యార్థి ఎంపిక



రామడుగు, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : రామడుగు మండలం గోపాలరావుపేటకు చెందిన శ్రీ ప్రగతి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి దండవేణి రామ్ తేజ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే ఈనెల 14 వ తేదీన హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.ఈ విద్యార్థి దండవేణి రామ్ తేజ్ ని పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ , ప్రిన్సిపాల్ మునిందర్ రెడ్డి, పిఈటిలు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

కాకుమాను సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : నేడు రెండోవ శనివారము కరెంటు లైన్ల మరమ్మతుల నిమిత్తం మండలంలో విద్యుత్ అంతరాయం జరుగుతుందని ఎ ఇ సాయి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి 01 గంటల వరకు మండలం లో అన్ని చోట్ల విద్యుత్ సరఫరా నిలిప్టియడం జరుగుతుంది అన్నారు.విద్యుత్ వినియోగదారులు సహరించాలని కోరారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. వినియోగదారుడి పై భారం...



పొన్నూరు సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : అసలే పెరిగిన విద్యుత్ రేట్లతో బేజారుతున్న సామాన్యం జనం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం తో ఇంకా సతమత మవుతున్నారు. నిర్దేశించిన సమయానికి బిల్లుల రీడింగ్ తీయకుండా ఆలస్యంగా రీడింగ్ తీయటం వలన అధికంగా యూనిట్స్ పెరిగి స్లాబ్ రెట్లు పెరిగి అధిక చార్జీలు చెల్లించ వలసి వస్తుంది .ఒక్కరోజు బిల్లు లేట్ ఐతే ఫ్యూజ్ పీకేసే అధికారులకు సామాన్యుడి ఆవేదన అర్థం కావటం లేదు. అధిక బిల్లులతో జనం నడ్డి విరుస్తున్నారు. అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇది విద్యుత్ శాఖ నిర్వాకమని వినియోగదారుడు ఆవేదన. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం మత్తు వేడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వరద బాధితులకు కౌడిన్య సేవాసమితి లక్ష రూపాయలు ఆర్థిక సాయం

రేపల్లె సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన కారణంగా కురిసిన భారీ వర్షాలకు కృష్ణ గుంటూరు జిల్లాల్లో వరదలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అన్నగాని సత్యప్రసాద్ సోదరుడు శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కౌడిన్య సేవా సమితి వారు లక్ష రూపాయలు చెక్కును వరద బాధితుల కోసం అందించడం అభినందనీయం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె కౌండిన్య సేవ సమితి వారి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం లక్షలి రూపాయలు అనగాని శివప్రసాద్ అందచేశారు ఈ కార్యక్రమంలో రేపల్లె కౌండిన్య సేవ సమితి సభ్యు లు పాల్గొన్నారు

## అక్రమ అరెస్ట్ చేయడం సిగ్గుచేటు....!!

### -నవాబుపేట బీఆర్ఎస్ మండల నాయకుల ముందస్తు అరెస్ట్...!!

### -ఠాణాకు తరలించిన పోలీసులు...!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ప్రభుత్వం జులుం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమని నవాబ్ పేట్ మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు.శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మాజీమంత్రి హరీష్ రావు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా నవాబ్ పేట్ పోలీసులు టిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు శాంత కుమార్, మహేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామిక మన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలన్నారు.అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టులకు బీఆర్ఎస్ భయపడదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ రాజ్యంనడుపు తున్నారన్నారు. ప్రజా పాలన పేరిట నిరంకుశ పాలనకొన సాగిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీఆర్ఎస్ మాజీ ఎంపిటిసి దయాకర్ రెడ్డి,మాజీ మాణిక్య రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు గణపురం శాంతకుమార్, మహేశ్వర్రెడ్డి, బుజంగరెడ్డి, అనిల్,గోవర్ధన్, తదితరులు ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో ప్రజలకు సేవలు అందించాలి

### -పారదర్శకత పాలన అందించడమే తన లక్ష్యం

### -తనకు ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు





బాపట్ల సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : నియోజకవర్గంలో అధికారులు ఎవరైనా ప్రజలకు పారదర్శకత పాలన అందించాలని వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.శుక్రవారంతో ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.నాలుగు పర్యాయాలుగా నియోజకవర్గంలో వివిధ పార్టీలను గెలిపించిన ప్రజలు తాను పోటీ చేసిన సమయంలో అఖండ మెజార్టీతో గెలిపించిన బాపట్ల నియోజకవర్గ ఓటర్లకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంతోపాటు,అధిక వర్షాలతో విజయవాడ ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాలు మునిగిపోయి ప్రజలు అల్లాడిపోయిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో వరద బాధితులకు పార్టీ నాయకులు మంత్రులు,ఎమ్మెల్యేలు,వివిధ సంఘాల నాయకులుస్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషన్ని కలిగిస్తుందని అన్నారు. వారంలో ఆరు రోజులు నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో పాటు వార్డులలో గ్రామాలలో పర్యటన చేసి స్వయంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు. సోమవారం, మంగళవారం బాపట్ల ప్రధాన తెదేపా కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల అర్జీలను స్వీకరిస్తానని, బుధవారం బాపట్ల రూరల్ పార్టీ నాయకులతో పార్టీ కార్యాలయంలో ఉండడంతోపాటు, గురువారం కర్లపాలెం పార్టీ కార్యాలయంలో, శుక్రవారం పిట్టలవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. వారంలో ఒకరోజు గ్రామాలలో,పట్టణంలోని వార్డులలో పార్టీ నాయకులతో,అధికారులతో కలిసి నాలుగు గంటల పాటు పర్యటన చేస్తున్నట్లు వివరించారు. అసెంబ్లీ సమావేశాలలో తప్ప మిగిలిన రోజులలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొన్నారు.బ్యూటీ బాపట్ల నియోజకవర్గంగా తయారు చేసి ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలనే ఆలోచన విధానంతో ముందుకు వెళు తున్నానని, ఆర్టీసీ,బాపట్ల ఏరియా వైద్యశాల వివిధ ప్రభుత్వ శాఖలలో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారుల ద్వారా ఉత్తమమైన సేవలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రహదారుల మరమ్మత్తులు చేయిస్తానని ఇప్పటికే మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు త్వరలో మరమత్తులకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బాపట్లలో ఉన్న మెడికల్ కళాశాల పనులు త్వరలో ప్రారంభమవుతాయని బాపట్ల కేంద్రంగా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని వివరించారు. పురపాలక సంఘ పరిధిలో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, మార్కెట్ యార్డు వద్ద ఉన్న పురపాలక సంఘ స్థలాన్ని కూడా త్వరలోనే నూతన పార్కుగా ఏర్పాటు చేస్తున్నామని, పేరం గరుడ చలం నాయుడు తూర్పు సత్రం స్థలాన్ని లీజుకి తీసుకొని అక్కడ కూడా పార్కు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. అత్యధిక సంఖ్యలో యువత ద్విచక్ర వాహనాలపై వెళుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తలకు గాయాలై మరణిస్తున్నారని,హెల్మెట్ ధరించడం వలన తలకు గాయం కాకుండా మరణించకుండా ఉంటారని వివరించారు.

# డిప్యూటీ సీఎం, ఎస్సీ ఎస్టీ కమిషన్, పోలీస్ అధికారులకు కు కృతజ్ఞతలు....

### -జనగామ,స్వప్న విషయంలో న్యాయమే గెలిచింది....

### -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు....

### -బొంకూరి మధు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

### -ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,





రామగుండం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గోదావరిఖని పట్టణంలోని సింగరేణి ఆర్జీ,వన్ ఒకటో బొగ్గు గనిలో పనిచేస్తున్న దళిత కార్మికురాలు జనగామ స్వప్న విషయంలో న్యాయమే గెలిచిందని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఒక ప్రకటనలో వెల్లడించారు. గత నెల 14వ. తేదీ నుండి ఈనెల 12వ. తేదీ వరకు దాదాపుగా నెల రోజులపాటు చేసిన, పోరాట ఫలితంగా గోదావరిఖని ఏసిపి మడత.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ సీఐ ,ఏ.ఇంద్రసేనారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మద్ది ఎల్లయ్యను అరెస్టు చేయడం పట్ల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు కాదరం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, బొంకూరి మధు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి, సతీష్ పెద్దపల్లి,జిల్లా కన్వీనర్,,లంక సదయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు సంటి రామలక్ష్మి, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ముఖ్య సలహాదారులు పులిమోహన్, అధ్యక్షులు యాట ఓదెలు, ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి, ఉపాధ్యక్షులు బడికల కృష్ణ, ఆరేపల్లి రామచందర్, ఆర్ జీ,వన్ ఉపాధ్యక్షులు జనగామ నరసయ్య పోలీస్ అధికారులకు,కృతజ్ఞతలు తెలిపారు, సింగరేణిలో మహిళా కార్మికురాలు జనగామ స్వప్నను అనేక విధాలుగా మద్ది ఎల్లయ్య అతని అనుచరులు ఇబ్బందులకు గురి చేశారని, ఇదే విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నేషనల్ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర డిజిపి, తెలంగాణ మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పెద్దపల్లి డిసిపి చేతన, దృష్టి కి,కూడా తీసుకువెళ్లినట్లు వారు వెల్లడించారు. సమస్య తీవ్రతను గుర్తించిన జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చొరవ తీసుకొని పోలీసు అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. వారి యొక్క ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన ఎసిపి, సిఐలు గురువారం రాత్రి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో సంఘానికి సంపూర్ణ మద్దతు తెలియజేసిన హెచ్ఎంఎస్, ఏఐఎఫ్టియు , ఐఎఫ్టియు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులకు అంతర్గతంగా సహకరించిన, ఏఐటీయూసీ ,సిపిఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.జనగామ స్వప్నను కులం పేరుతో దూషించి దాడి చేసిన మిగతా నలుగురిని కూడా పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని అరెస్టు చేయాలని కోరారు.సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న మహిళా కార్మికులు వివిధ కార్మిక సంఘాలలో పనిచేయడం వల్ల కొన్ని కార్మిక సంఘాలు వారి జెండాలు మోయడానికి ,జేజేలు కొట్టించుకోవడానికి మాత్రమే పరిమిత మవుతున్నారని అన్నారు. మహిళలకు సమస్యలు వస్తే ఏ కార్మిక సంఘం పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికులు, కులాలకు మతాలకు అతీతంగా నడిచే సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ లో చేరాలని విజ్ఞప్తి చేశారు. జనగామ స్వప్నను మద్ది ఎల్లయ్య అతని అనుచరులు విపరీతంగా కొట్టి ,కులం పేరుతో దూషించిన కేసులో పోలీసులు అరెస్ట్ చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. జనగామ. స్వప్న విషయంలో న్యాయమే గెలిచిందన్నారు.

# ఏ.డి.అర్చన మీద విజిలెన్స్ విచారణ జరపండి.. . సులోచన

పొదిలి సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో . శ్రీలత గారిని కలిసి ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన గారి మీద విజిలెన్స్ విచారణ (అసమర్ధ అధికారిని) జరపమని జాతీయ విభిన్న ప్రతిభ వంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ . సులోచన రాణి ఫిర్యాదు చేయడం జరిగింది...

**వివరాల్లోకి వెళితే....**



ప్రకాశం జిల్లాలో దివ్యాంగులకు ప్రభుత్వం నుండి వస్తున్న పలు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను సకాలంలో అర్హులైన దివ్యాంగులకు అందజేయడంలో ప్రస్తుత ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన గారు నిర్లక్ష్య పూరితమైన నిర్ణయాలతో దివ్యాంగుల అభివృద్ధిని అడ్డుకుంటున్న వైనం... ప్రకాశం జిల్లా ఒంగోలు శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం (టి.సి.పి.సి)లో తయారయ్యే ట్రై సైకిళ్ల తయారీని గత సంవత్సర కాలంగా గుత్తేదారుడికి అసిస్టెంట్ డైరెక్టర్ కి ఏ విషయంలో వివాదాలొచ్చాయో తెలియదు కానీ సంవత్సర కాలంగా దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయవలసిన ట్రై సైకిళ్లు తయారీకి నోచుకోలేదు. ఒంగోలు శిక్షణా మరియు ఉత్పత్తి కేంద్రం లో తయారయ్యే ట్రై సైకిళ్లు ప్రకాశం జిల్లాతో పాటు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణ మరియు గోదావరి జిల్లాలకు సరఫరా చేయటం జరుగుతుంది. గురజాల అర్చన గారి వలన ప్రకాశం జిల్లాతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోని ఏడు జిల్లాలకు సకాలంలో ట్రై సైకిళ్లు అందటం లేదు ఈ విషయాన్ని గతంలో కూడా తెలియపరిచిన చర్యలు తీసుకోలేదు ఇలాంటి అసమర్ధ అధికారి చేసిన మరొక ఘనకార్యం మీ ముందుకు తీసుకు వస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యవేక్షణలో అర్హులైన దివ్యాంగులకు జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా ప్రకాశం జిల్లాలోని 53 మంది దివ్యాంగులకు కోటి 39 లక్షల రూపాయలను విడుదల చేసి వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని తెలియపరచగా సుమారు 40 రోజులకు పైగా ఆ రుణాల చెక్కులను దివ్యాంగ లబ్ధిదారులకు ఇవ్వకుండా రోజు వర్షాల్లో సైతం దివ్యాంగులను పదేపదే దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయానికిలి తిప్పించుకుంటున్నారంటే దివ్యాంగుల పట్ల ఈమెకు ఉన్న పరిపాలన దక్షత ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. సుమారు 4 సంవత్సరాలకు పైగా ఈమె వచ్చి ప్రకాశం జిల్లాలోని దివ్యాంగుల అభివృద్ధి నిరోధకురాలిగా మారి నిత్యం దివ్యాంగులను ఏడిపిస్తుందంటే అతిశయోక్తి కానే కాదు. రాష్ట్ర ప్రభుత్వం మీద ఆర్థిక భారం మోపి అవసరం లేకపోయినా ఎన్నికల కోడ్ కు ఒక రోజు ముందు వికలాంగుల బాలుర వసతి గృహంలో ముగ్గురు సిబ్బందిని నియమించుకొని కాసుల కక్కుతికి పాల్పడారు అనేది ప్రకాశం జిల్లా లోని పలువురు దివ్యాంగులు అనుకుంటున్నారు అనేది బహిరంగ సత్యం. ఒంగోలు సంతపేటలోని దివ్యాంగుల బాలుర వసతి గృహంలో నర్స్ పోస్టును భర్తీ చేయకుండా అవసరం లేకపోయినా వాచ్ మెన్, కుక్, హెల్పర్ పోస్టులను భర్తీ చేసి వికలాంగుల బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తక్కువ సిబ్బంది సంఖ్య ఎక్కువ అని ప్రముఖ దినపత్రికల్లో కథనాలు వస్తున్న ఈ అసిస్టెంట్ డైరెక్టర్ గారు మాత్రం ఎవ్వరు ఏమన్నా నేను పట్టించుకోను రాసుకునే వాళ్ళు రాసుకోనివ్వండి నాలుగు సంవత్సరాల నుండి నన్నేమి చేశారు.. ఇప్పుడేమి చేస్తారు... ఐ డోంట్ కేర్... అన్నట్టు ఉంది ఏ.డీ. గారి వ్యవహారం.. ఇలా చెప్పుకుంటూ పోతే పేజీలకు పేజీలు చాలవు కనుక తమరైన పై విషయాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించి ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న పలు అక్రమాల మీద విజిలెన్స్ విచారణ జరపటానికి ఆదేశాలు ఇవ్వగలరని వేడుకుంటున్నాము. దీనితోపాటు పలు ప్రముఖ దినపత్రికల్లో వచ్చిన కథనాలను కూడా జత పరచటం జరిగిందని %ణ.=.ా%. గారికి తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, గౌరవ అధ్యక్షులు బాణవత్ వెంకటేశ్వరరావు వి. హెచ్.పి.ఎస్. నగర అధ్యక్షులు ఉలిచి కోటేశ్వరరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు

## హ్యాండ్ బాల్ పోటీలకు సరస్వతి పాఠశాల విద్యార్థి ఎంపిక



రామడుగు సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్? మీడియం హైస్కూల్? 9వ తరగతి విద్యార్థి ముచ్చె చరణ్? హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు .14న హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన నున్నారు .ఈ విద్యార్థిని కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్?, పిఈటి సాయికృష్ణ, టీచర్స్? అభినందించారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ దినోత్సవం



నార్పల సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని సుల్తాన్ పేట అంగన్వాడి కేంద్రం 1లో శుక్రవారం పోషణ్, పక్వాడ దినోత్సవాన్ని అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. అంగన్వాడి కేంద్రం సేవలను గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి, కుల్లయమ్మ, హెల్పర్ గీత పాల్గొన్నారు.

# రుసుము దేవి గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నుసుము దేవి గారి పుట్టినరోజు సందర్భంగా వారి భర్త గారు అయినా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం జిల్లా కార్యదర్శి నుసుము బాలచంద్రుడు గారి చేతుల మీదుగా పొదిలి కాలేజీ రోడ్లోని ఒక ఏరియాలో 50 మంది నిరుపేదలకు భోజన పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు బాలచంద్రుడు గారిని ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న నుసుము దేవి గారిని నిండు నూరేళు సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది దీని సందర్భంగా దివ్యాంగ్ తక్షక్ ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ నుసుము దేవి గారిని మరియు అత్తయ్య తిరుపతమ్మ గారిని మరియు మామయ్య కేశయ్య గారు మరియు దేవి గారి అన్న వదినలు మరియు వారి కూతురు అయిన వేదశ్రీ గారు కూడా నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది అదేవిధంగా పుట్టినరోజు మరియు పెళ్లిరోజు ఇటువంటి శుభకార్యాలయం జరుపుకుంటున్న ప్రతి ఒక్కరు మీ వంతు బాధ్యతగా కొందరు పేదలకైన బాలచంద్రుడు లాంటి మంచి మనసుతో భోజనం పెట్టాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి బాలచంద్రుడు మరియు దివ్యంగ్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది

# దండమూడి లో పౌష్టికాహార మాసోత్సవాలు



పొన్నూరు సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి ఓసి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.లక్ష్మి పద్మావతి పాల్గొని మాట్లాడుతూ తల్లులు, గర్భవతులు, చిన్నారులు పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు క్రమం తప్పకుండా తీసుకోవటం వలన ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. స్టాల్స్ ఏర్పాటు చేసి మాసోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ఎం నయుం భాషా తో పాటు అంగన్వాడి కార్యకర్త పిడి విజయలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొత్తరోడ్డు వద్ద భారీగా ట్రాఫిక్ జామ్




ఆమదాలవలస సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : మండల పరిధిలోని కొత్త రోడ్డు వద్ద ట్రాఫిక్ జామ్ తో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. శుక్రవారం ఉదయం కొత్త రోడ్డు ముందర గుంతలలో భారీ వాహనాలు దిగబడడంతో గెడ్డ కు అవతల ఇవతల వైపు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆమదాలవలస శ్రీకాకుళం రహదారి పూర్తిగా మరమ్మతులకు గురికావడంతో ఎక్కడికక్కడే రహదారులపై వాహనాలు గుంతల్లో దిగబడి ట్రాఫిక్ జామ్ నిత్య కృత్యంగా మారిందని పలువురు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న ఆమదాలవలస శ్రీకాకుళం రూరల్ పోలీసులు అక్కడకు చేరుకుని క్రేన్ల సహాయంతో దిగబడిన భారీ వాహనాలను తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. గడచిన పది సంవత్సరాలుగా శిలాఫలకాలకే రహదారి పనులు పరిమితమయ్యాయని ఎన్నటికీ పూర్తయ్యేనో వాహనదారుల కష్టాలు తీరేదెన్నడోనని పలువురు వాహనదారులు చర్చించుకోవడం విశేషం.

# శత శాతం పొదుపు నిధులను వాడుకుంటాం.

## ఎం.ఎం.ఎస్.. కొత్త పాలకవర్గం ప్రమాణం.



ఆమదాలవలస.. సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : ప్రభుత్వ సూచనల ప్రకారం రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ. (సెర్ప్) మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆదేశాల మేరకు మండలంలో గల శత శాతం అన్ని సంఘాలలో గల పొదుపు నిల్వలను సంఘ సభ్యుల అవసరమేరకు అప్పుగా వాడుకొని తిరిగి సంఘానికి రీపేమెంట్ చేయడానికి కొత్త పాలకవర్గం ప్రమాణం చేశారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సమాఖ్య మహాజనసభలో కొత్తగా ఏకగ్రీవంగా ఎంపికైన మండల సమాఖ్య కార్యనిర్వాహక వర్గం అందరు గ్రామ సంఘం అధ్యక్షులు సమక్షంలో కొత్తగా ప్రమాణం చేశారు. నూతన అధ్యక్షురాలుగా తోగరాం గ్రామ సంఘము నుండి తమ్మినేని ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా అక్కివరం గ్రామ సంఘము నుండి రేణుకా మొహరాన్, కార్యదర్శిగా నిమ్మతోర్లోడ గ్రామ సంఘం నుండి బోనెల రోజా, ఉప కార్యదర్శిగా కోర్లకోట గ్రామ సంఘము నుండి అన్నెపు సరోజిని, కోశాధికారిగా మునగవలస గ్రామ సంఘము నుండి టేకి సూర్య కుమారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా ఆక్కులపేట గ్రామ సంఘము నుండి బొడ్డేపల్లి వేణమ్మ వ్యవహరించారు. ఎంపికైన కొత్త పాలకవర్గ సభ్యులు తో ఏ.పి.ఎం. పైడి కూర్మారావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అకౌంటెంట్ రోజాతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండలంలో గల అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రవీందర్ యాదవ్ కు గవర్నర్ ప్రశంసలు, సేవా కార్యక్రమాలపై జిష్ణుదేవ్ వర్మ ఆరా..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సన్మానించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్,తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత, తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్, తెలంగాణ యూత్ ఐకాన్ అవార్డు గ్రహిత రవీందర్ యాదవ్ ను ప్రశంసించారు. తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ తరుపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ లో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలకు తాను కూడా పాల్గొంటానని రవీందర్ యాదవ్ కు హామీ ఇచ్చారు. శుక్రవారం సోమాజిగూడలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పేద వారికి తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గవర్నర్ కు వివరించారు. గవర్నర్ సైతం ఆసక్తిగా సేవా కార్యక్రమాలను, పేదలకు చేస్తున్న మంచిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని, వారికి రవీందర్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారంటూ కితాబిచ్చారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి తనకు సైతం ఉంటుందన్నారు. రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని ఈ సందర్భంగా వెల్లడించారు..ద

# కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైన ఆర్జివన్ జిఎం పర్సనల్ కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆర్జివన్ జిఎం పర్సనల్ కి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నారు, కానీ వారికి ఎలాంటి సదుపాయాలు గాని సహకారాలు గాని లేవు ,వారికి డ్యూటీ దగ్గర కొన్ని ప్రాంతాలలో పని చేస్తున్న సమయంలో టాయిలెట్ వెళ్లడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని మా యూనియన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. మహిళలకు పనిచేసే సమయంలో టాయిలెట్ కి వెళ్ళడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళలకు వారు ఎక్కడైతే పనిచ్చేస్తున్నారో అక్కడే,వారికి అందుబాటులో ఆఫీస్ దగ్గరలో మంచి సదుపాయాలు గల టాయిలెట్ లను నిర్మించాలని కోరుచున్నాం ,అలాగే కార్మికులకు నిలవడానికి గూడు లేకుండా పోయింది, ఈ ప్రాంతంలో కిరాయిలో కట్టలేక, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు లేక, చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బయటి వ్యక్తులు ప్రవేట్ కంపినీలకు సంబంధించిన వ్యక్తులు మన సింగరేణి సంస్థలో గల కాళీ క్వాటర్లలో నివసిస్తున్నారు. కానీ ఈ సింగరేణి కంపెనీలో కాంట్రాక్టు కార్మికులకు అవకాశం లేకుండా పోయింది. దయచేసి ఈ ప్రాంతంలో ఉన్న కాంట్రాక్టు కార్మికులకు నివాసానికి ఖాళీ స్థలాలను, లేక ఖాళీ స్థలంలో నివాసం ఉండేటట్లు కేటాయించాలని కోరుతున్నాము ,అలాగే సెక్యూరిటీ సంస్థ డెల్టా కంపనీలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు నూతన టెండర్లు అమలు కాక, పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి లేకపోవడం కారణంగా చాలా నిరాశ ఆందోళనకు గురవుతున్నారు, అలాగే సింగరేణి సెక్యూరిటీ గార్డులకు సైతం పర్మనెంట్ సెక్యూరిటీ గార్డులకు ఇచ్చిన విధంగా కాకి యూనిఫామ్ అందచేయాలని, స్మై బ్లూ ప్రైవేటు స్కూల్స్ ముందు ఉన్న సెక్యూరిటీ గార్డు మాదిరిగా ఉంది కాబట్టి, సింగరేణిలో లక్షల మెటీరియల్ కాపాడడానికి ఉన్న ప్రైవేట్ సెక్యూరిటీ లకు ఎలాంటి విలువ లేదని ,దొంగలు కూడా ప్రైవేట్ వ్యక్తులే కదా అని వారిపై దాడి చేసిన సందర్భాలు కూడా గమనించి, యజమాన్యం కాకి యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం , అదే మాదిరిగా సరియైన టైం కు వేతనాలు రాక కుటుంబ పోషణకు ఇబ్బందికరంగా ఉంది కాబట్టి, సదరు కాంట్రాక్టర్ల ద్వారా ఒకటి తారీకు నుండి పదవ తారీకు లోపు వేతనాలు చెల్లించాలి, వెంటనే నూతన సెక్యూరిటీ సంస్థకు పనులు అప్పగించే విధంగా ముందు గా చర్యలు తీసుకోవలని మా యూనియన్ తరపున కోరుతున్నాము అని ఆర్జీవన్ అధ్యక్షులు సరిగమల.మధు, ఆర్జి టూ అధ్యక్షులు కమటం.సందీప్ తదితరులు వినతి పత్రంలో పేర్కొన్నారు.

# గుబ్బడిపత్తేపూర్ లో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం...!!

## వినాయకుడి వద్ద అన్నదానం చేసిన గ్రామస్తులు బి.రమేష్,బి.అరుణ్ కుమార్...!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల కేంద్రంలోని గుబ్బెడి ఫతేపూర్ బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాల శుభ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరూ బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొని సుఖ సంతోషాలతో ఆనందంగా గ్రామంలోని ప్రజలంతా పనులు పక్కనపెట్టి గ్రామములో జరిగే ఉత్సవాల గురించి ఆనందంగా ఇంటి వద్ద బంధువులను ఆత్మీయులను గ్రామంలోకి రప్పించి సకల దేవతల ఆశీస్సులు...వినాయకుడి అనుగ్రహం అందరి పై ఉండాలని గుబ్బడిపత్తేపూర్ గ్రామస్తులు అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గుబ్బడిపత్తేపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.వేదపండితులు కల్యాణ రావ్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య ప్రథమ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు నిర్వహించారు.గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని ప్రజలంత భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు,సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు.గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గణపతికి కూడ గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.గ్రామస్తులు గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామం ప్రజలకు ఏ ఇబ్బంది కలిగిన హాని కలిగిన అందుబాటులో ఉండే మహా గొప్ప నాయకుడు మహమ్మద్ ఇసుఫ్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ బేకరీ అశోక్ బి.రమేష్,బి.అరుణ్ కుమార్ లు అన్నప్రసాదాలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు. గుబ్బడి పత్యాపూర్ గ్రామంలో ఏ సమస్యలున్న తీర్చే నాయకుడే గొప్ప యువ నేత

**మహమ్మద్ యూసుఫ్...!!**

గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి గ్రామంలో ఉన్న ఏ సమస్యలు ఉన్నాయి ఎల్లవేళలా అన్ని విధాల సహకారం చేస్తూ ఎంతోమంది గ్రామ పెద్దలు గ్రామ సర్పంచులు అధికారంలో ఉండి గ్రామంలోని సమస్యలు ఏ నాయకులను తీర్చలేని విధంగా తాను తన వంతు ఉద్యమంలో పాల్గొని. ప్రజలు సమస్యలు తీసే విధంగా పని చేసిన గొప్ప యువ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ అని గ్రామ యువజన సంఘాలు అంటున్నారు. మహమ్మద్ యూసుఫ్ కు ఆస్తులు లేవు కబ్జాలు లేవు ఎల్లవేళలా ప్రజలకు ఏ సమస్య ఉన్నా గ్రామంలో ఉండి తన వంతు సహాయ సహకారాలతో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యను తీర్చే విధంగా పనిచేసే యువ నాయకుడు మహమ్మద్ యూసుఫ్ అని గ్రామ యువజన సంఘాల నాయకులు అంటున్నారు. గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి మండలానికి దూరంగా ఉన్న గ్రామానికి అధికారి కానీ వచ్చి సమస్యలు తీర్చే నాథుడు లేక గ్రామంలోని ప్రజలంతా విలవిలలాడుతూ ఉంటే ఆ సమస్యను మహమ్మద్ యూసుఫ్ డబ్బులు లేకున్నా ధైర్యంతో అధికారులతో కొట్లాడి సమస్యను తీర్చే ధైర్యవంతుడు అని అన్నారు ప్రజలు పెద్దలు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

## గ్రామ పంచాయితీ కార్యదర్శి సతీష్



జూలపల్లి, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలంలోని, పెద్దపూర్ గ్రామ సచివాలయం ఆవరణలో తెలంగాణ ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2024 ముసాయిదా ఓటర్ జాబితాను గ్రామ పంచాయితీ కార్యదర్శి సతీష్ విడుదల చేసారు. ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు ఓటర్ లిస్ట్ లో పేర్లు గాని, ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే, సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లాభాల్లో వాటా చెల్లింపు కోసం ముఖ్యమంత్రి ని కలుస్తాం....

## -లక్ష రూపాయలు పి.ఎల్.ఆర్ బోనస్ కోసం డిమాండ్ చేస్తాం....

## -గుర్తింపు సంఘం ఎఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య....




రామగుండం సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : సింగరేణి కార్మికులకు అక్టోబర్ మొదటి వారంలో 2023-2024 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి, 35 శాతం వాటా చెల్లించాలని ఇంకా కొద్ది రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలుస్తామని గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి లో కార్మికులు యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ,కంపెనీ కి గత సంవత్సరం కంటే లాభాలు రావడం జరిగిందని ఆయన అన్నారు. లాభాల్లో 35 శాతం వాటా చెల్లించాలని ఆగస్టు లో సింగరేణి సిఎండి బలరాం నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లాభాల వాటా చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీని పై గుర్తింపు సంఘం బాధ్యతగా ఏఐటియుసి రెండు మూడు రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి 35 శాతం వాటా ప్రకటించి అక్టోబర్ మొదటి వారంలో చెల్లించాలని కోరుతామని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ నెల చివరి వారంలో కోల్ కతా లో జరిగే కోల్ ఇండియా సమావేశంలో పి.ఎల్.ఆర్ బోనస్ ను లక్ష రూపాయలు చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని, గత సంవత్సరం పి.ఎల.ఆర్ బోనస్ 85 వేలు చెల్లించారని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం ఈ నెల 9న గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిందని, అక్టోబర్ లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు స్ట్రక్చర్ సమావేశాలు యాజమాన్యం ఏర్పాటు చేయాలని, కోరడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఆర్జీ త్రీ బ్రాంచి కార్యదర్శి ఎం.ఆర్.సి.రెడ్డి, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు సంకె అశోక్, గండి ప్రసాద్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, గుర్రం ప్రభుదాస్, బలుసు రవి, దొంత సాయన్న, నాగేంద్ర కుమార్, ఆకునూరి శంకరయ్య, ఎం చక్రపాణి, సిద్దమల్ల రాజు,సిర్ర మల్లికార్జున్, నంది నరేశ్,ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియో మంజూరు

## అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హామీ



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన గాలి సత్యన్నారాయణ కుటుంబానికి అయిదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేసారు. శుక్రవారం కాకానీ నగర్ కార్యాలయంలో ఆర్డీఓ సంబంధిత అధికారులు సత్యన్నారాయణ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సౌమ్య చేతుల మీదుగా చెక్కును అందించారు. వివరాల్లోకి వెళితే... ఇటీవల సంభవించిన అధిక వర్షాలు, వరదల కారణంగా గొట్టుముక్కల గ్రామానికి చెందిన గాలి సత్యన్నారాయణ గండివాగులో పడి మృతి చెందారు. ఆయన మృతికి సంభందించి రాష్ట్రప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియో మంజూరైంది. దీనికి సంబంధించిన చెక్కును నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నందిగామలోని శాసనసభ్యుల వారి కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్కు చెక్కులు .. బాధితులకు విరాళాలు





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ : కనివిని ఎరుగని వర్షం ప్రభావంతో భారీ వరదలతో ఏపీలో అనేక గ్రామాలు జలమయం అయ్యాయని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం కాకానీ నగర్ లో సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కులు, బాధితులకు విరాళాలను ఎమ్మెల్యే సౌమ్యకు అందజేసారు. మైలవరం శాసనసభ్యులు, నందిగామ కమ్మ సంఘం గౌరవ అద్యక్షులు వసంత కృష్ణప్రసాదు వారి సూచనలు, సలహాల మేరకు వరద బాధితులకు చేయూత వరద బాధితుల కోసం కమ్మ సంఘం రూ.2లక్షల ప్రకటించి విరాళాన్ని సీఎం రిలీఫ్ ఫండ్కు ఇచ్చేందుకు కమిటీ సభ్యులు కామసాని సత్యవతి, వాసిరెడ్డి సత్యన్నారాయణ ప్రసాద్, వాసిరెడ్డి శ్రీరామకృష్ణ, ఉప్పుటూరి వాసుదేవరావు, పాలేటి సతీష్ శుక్రవారం కాకానీ నగర్ కార్యాలయంలో ఎమ్మెల్యే సౌమ్యకు అందజేసారు. నందిగామ వాస్తవ్యులు చిరుమామిళ్ళ అచ్చమాంబ ఒక వెయ్యి రూపాయలను వరద బాధితులకు సాయం అందజేసారు.

# తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ మైనారిటీ యువత కోసం నైపుణ్య అభివృద్ధి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి

హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** ఐటి, విద్య ఆరోగ్యం, అకౌంటింగ్ , హౌసింగ్ , పశువుల పెంపకం , డైరీ మరియు వెటర్నరీ మొదలైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనిన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఫ్యాషన్ డిజైనింగ్ (టైలరింగ్), అడ్వాన్స్ బ్యూటిఫికేషన్, హార్టికల్చర్, టూరిజం మరియు హాస్పిటాలిటీ, ఎయిర్ హెూస్టెస్ క్యాబిన్ క్రూ, మొదలైనవి. లైట్, హెవీ మోటార్ డ్రైవింగ్ , ఎలక్ట్రీషియన్, ఫైర్ సేఫ్టీ, స్వయం ఉపాధి, స్మార్ట్‌ఫోన్ , హ్యాండ్‌సెట్ రిపేరింగ్, (సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్) అడ్వాన్స్‌డ్ మెకనైజ్డ్ ఫర్నీచర్, మ్యానుఫ్యాక్చరింగ్, (ప్యాకేజింగ్ ఇండస్ట్రీ) మొదలైన వాటిలో శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( ఎన్ ఎస్ డి సి ), టాస్క్, ఎం ఏ పి ఎం ఏ , జీవో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ( వి.ఈ ), మరియు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సంస్థలకు ఆయన సూచించారు. శిక్షణా సంస్థలు పైన పేర్కొన్న పత్రాలు, ప్రాజెక్ట్ రిపోర్టుతో పాటు హార్డ్ కాపీలు వైస్ ఛాన్సర్ మేనేజింగ్ డైరెక్టర్, మైనార్టీ. ఫైనాన్స్ కార్పొరేషన్ లో అక్టోబర్ 4 లోపు హైదరాబాద్ ఆఫీస్ 5వ అంతస్తులోని హజ్ హౌస్ నాంపల్లిలో దరఖాస్తులను సమర్పించాల్సిందిగా ఆయన తెలిపారు.

# బుడమేరు ఆక్రమణలను గుర్తించి నివేదికివ్వండి

-సర్వే నంబర్ల వారీగా వివరాలను సమర్పించండి

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** భవిష్యత్తులో బుడమేరు వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ బుడమేరుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో సర్వే, ల్యాండ్ రికార్డ్సు్బీ ఇరిగేషన్, వీఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి సర్వే నంబర్లతో సహా ఆక్రమణలకు సంబంధించి పూర్తినివేదిక సత్వరం సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. ఇందులో భాగంగా ఆక్రమణల గుర్తింపునకు తొలిదశలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సృజన శుక్రవారం సర్వే, భూ రికార్డులు, నగరపాలక సంస్థ, రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల బుడమేరు పరీవాహక ప్రాంతంలో కురిసిన కుంభవృష్టితో ఊహించని విధంగా పెద్దఎత్తున దాదాపు 40 వేల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో గండ్ల ద్వారా వచ్చిన నీటితో పరిసర లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జలమయం కావడంతో పాటు నగరంలోని రెండు లక్షలకు పైగా కుటుంబాలు ముంపుతో తీవ్రనష్టాన్ని చవిచూడటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దాదాపు పది రోజులకు పైగా కలెక్టరేట్‌లోనే ఉండి.. బుడమేరు గండ్లను పూడ్చడం, బాధితులను పరామర్శించి, పూర్తి సహాయసహకారాలు అందించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బుడమేరు ముంపునకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు ఆపరేషన్ బుడమేరును ప్రకటించారని ఈ నేపథ్యంలో బుడమేరు ఆక్రమణలకు సంబంధించిన నివేదికలను రూపొందించాల్సిన అవసరముందన్నారు. యుద్ధప్రాతిపదికన ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం సిద్ధమవుతోందని.. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆక్రమణల తొలగింపునకు శ్రీకారంచుట్టనుందని ఈ నేపథ్యంలో ఆక్రమణల వాస్తవ వివరాలను సర్వే నంబర్లతోసహా సమర్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ఆక్రమణలపై నివేదిక రూపొందించాలని సూచించారు. వరద నీరు ప్రవాహ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆక్రమణల తొలగింపుతో పాటు పూడిక తీయడం కూడా ముఖ్యమన్నారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ (బీడీసీ)కు గండ్లు పడకుండా కట్టను పటిష్టపరచడం కూడా కీలకమని.. వీటికి సంబంధించి ఇప్పటికే పనులు జరుగుతున్నాయని కలెక్టర్ సృజన వివరించారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసు, నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రౌడీ రాజ్యం,




పటాన్చెరు నియోజకవర్గం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని, టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్బంధించడానికి పిలుపునిచ్చినందుకు ముందు జాగ్రత్త చర్యగా, తెల్లాపూర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ వైస్ చైర్మన్ బాలాగౌని రాములు గౌడ్ ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.రాత్రి ఈదులానాగులాపల్లి లో తన నివాసంలో హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు, ఉదయం భానూర్ బీడీల్ పోలీస్ స్టేషన్ కి తరలించి పోలీసులు ఆధీనంలో ఉంచుకోవడం జరిగింది.

# సేవా దృక్పథం కలిగి ఉన్న సినీ హీరో ఆదిత్య ఓం ను గెలిపిద్దాం మానవత్వాన్ని నిలబడదాం..




ఎటపాక **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో బిగ్ బాస్ షో లో ఉన్న ఆదిత్య ఓం ని గెలిపించాలని ర్యాలీ మరియు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి పంచాయతీ కోయనర్సాపురం పంచాయతీ,మారాయిగూడెం పంచాయతీ గ్రామాలను ఆదిత్య ఓం దత్తత తీసుకున్నారు.ఆదిత్య ఓం మన ఏజెన్సీ ప్రాంతాల్లో గత పది సంవత్సరాల ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు.అంబులెన్స్ ని పంచాయతీకి ఇచ్చారు. గ్రంథాలయం ఏర్పాటు చేశారు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు.పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. పేదవాళ్లకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఎన్నో సేవా కార్యక్రమాలు మన గ్రామీణ ఆదివాసి ప్రాంతంలో చేసి మనందరికీ ఆత్మీయ బంధువైన ఆదిత్య ఓం బిగ్ బాస్ షో కి వెళ్లారు.తను బిగ్బాస్ షో లో గెలిచి మన గ్రామాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని మన మారుమూల గ్రామానికి పరిచయం చేసిన మన బంధువు చెరుపల్లి గ్రామ వాస్తవ్యులు పాకలపాటి విజయ వర్మ వలనే మనకి ఆదిత్య ఓం పరిచయం అయ్యారని సేవా కార్యక్రమాల్లో భాగంగా గతంలో వారి అంబులెన్స్ లక్ష్మీపురం పంచాయతీలో కొంతమంది అవసరాలు తీర్చింది.అంత సేవా దృక్పథం కలిగిన వ్యక్తిని గెలిపించాలని మన గ్రామంలో కూడా ఈ కార్యక్రమం చేయడం జరిగింది.కనుక మన మండల పరిధి మన పంచాయతీ పరిధి ప్రజలంతా ఆదిత్య ఓం బిగ్ బాస్ షోలో గెలిపించాలని మన గ్రామాలలో కూడా వారి సేవలు అవసరమని గొప్ప సేవ చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ప్రతి ఒక్కరు బాధ్యత. తీసుకొని 7997983720. నెంబర్ పై మిస్డ్ కాల్ ఇచ్చి మీ యొక్క ఓటు ద్వారా మద్దతు తెలపాలని ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్టీ సెల్ సభ్యులు,మండల అధ్యక్షులు కణితి మధు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యు సింగయ్య, రమణ,పెనబెల్లి సీతయ్య.చెల్లెమ్మ ,సూరమ్మ, అబ్రహం తదితరులు వ్:వ్క్'. పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు....

వేల్పుల కుమారస్వామి సిఐటియు జిల్లా అధ్యక్షులు, మండే శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు...




రామగుండం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** సీతారాం ఏచూరి కి సిఐటియు నివాళి,కమ్యూనిస్టు దిగ్గజం కార్మిక వర్గ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం అనారోగ్యంతో మర ణించారు,వారి చిత్రపటానికి సిఐటియు జిల్లా కమిటీ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు మెండే శ్రీనివాస్, మాట్లాడుతూ. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే ప్రజా పోరాటాల్లో రాటు దేలరని, అనంతరం కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలతో సంబంధాలు నెలకొల్పిన నాయకులు, సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని, భారత దేశంలో దోపిడి రహిత సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. లౌకికతత్వాన్ని, రాజ్యాంగాన్ని, ఫెడరలిజన్ని కాపాడడానికి జరిగిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని, చివరి శ్వాస వరకు శ్రామిక ప్రజల విముక్తి కోసం పోరాడారని అన్నారు. వారి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి. శ్రామిక ప్రజలకు, కార్మిక వర్గ పోరాటాలకు తీరనిలోటని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, నవ తెలంగాణ రిపోర్టర్స్ శోభన్ బాబు, బిక్షపతి, ఉపాధ్యక్షులు మండే శ్రీనివాస్, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, ఎస్కే గౌస్, ఏ శంకరన్న, తిప్పారపు రాజు, ఈద వెంకటేశ్వర్లు, ఈదుల సాగర్, జంగపల్లి మల్లేష్, జీబ్ స్టాండ్ ఆటో స్టాండ్ ఓనర్స్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

# సింగరేణిలో నిర్బంధంగా కొనసాగిస్తున్న మెడికల్ టెస్టులను వెంటనే నిలిపివేయాలి....

జిఎం లలిత్ కుమార్కి వినతిపత్రం సమర్పించిన కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ...



రామగుండం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం 1 లోని జి ఎం కార్యాలయంలో జి ఎం లలిత్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్ జి వన్ లో కొనసాగిస్తున్న మెడికల్ టెస్ట విధానాన్ని రద్దు చేయాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మిక కుటుంబాలకు సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సదుపాయం కల్పించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కదారి సునీల్, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను మెడికల్ టెస్టుల పేరుతో సింగరేణి యాజమాన్యం వేధింపులకు చేస్తున్నది. మహిళా కార్మికులు చెప్పుకోలేని విధంగా సింగరేణి హాస్పిటల్ లో సింగరేణి యాజమాన్యం నిర్బంధంగా, మెడికల్ టెస్టను కొనసాగిస్తున్నది. మహిళా కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వేధింపులకు గురి చేసే విధంగా, అత్యంత పాశవికంగా గర్భకోశ వ్యాధులకు సంబంధించి సైతం టెస్టులు చేస్తూ, మహిళా కార్మికులను అవమానపరిచే విధంగా, భయభ్రాంతులకు గురి చేసే విధంగా టెస్టులను కొనసాగిస్తుంది. ఈ విధానాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. సింగల్ హ్యాండ్ సంస్థలో కొనసాగిస్తున్న ఈ నిర్బంధ టెస్టుల విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని, చైర్మన్ బలరాం కి విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. వేతనాల పెంచాలని అనేక సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాన్ని లెక్కచేయకుండా ,వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం మెడికల్ టెస్ట్ లలో మాత్రం పోటీపడుతూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నది. హౌస్ కీపింగ్ పని వాళ్లకు మెడికల్ టెస్టతో పనిలేదు. కేవలం అండర్ గ్రౌండ్ మైన్స్ లలో దిగేవారికి ఇలాంటి టెస్టుల అవసరం ఉంటుంది. కానీ చాలీచాలని జీతాలతో, ఎంతో అవస్థలకు ఓర్చుకొని తమ కుటుంబాలను నెట్టుకు వస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులను ఈ విధంగా వింత వింత టెస్టులతో వారిని ఇబ్బంది పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తుంది. వెంటనే ఇటువంటి టెస్టుల విధానాన్ని రద్దు చేయాలని చాతనైతే వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మునిసిపల్ చైర్పర్సన్ మంగమ్మ




అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగ భూషణ్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 3వ వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో కాలనీవాసులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వార్డులో మున్సిపల్ సిబ్బంది చేత బ్లీచింగ్ పౌడర్ క్రిమిసంహారక మందును పిచికారి చేయించారు. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా నిల్వ నీటిని ఎట్టి పరిస్థితుల్లో ఉంచుకోరాదన్నారు. వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ వ్యాధి బారిన పడితే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

-రాఘవేంద్రతో పాటు పార్టీలో చేరిన పలువురు వార్డు కౌన్సిలర్లు.

-కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** జగ్గయ్యపేటలో వైసీపీకి షాక్ తగిలింది. జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆయన తండ్రి రంగాపురం నర్సింహారావు మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారితో పాటు 7వ వార్డు కౌన్సిలర్ పూసపాటి సీతారావమ్మ దంపతులు, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, కుమారుడు కృష్ణ, 23వ వార్డు కౌన్సిలర్ డి.రమాదేవి దంపతులు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ పడనివిధంగా భారీ వర్షాలు కురిశాయి. ప్రభుత్వ అప్రమత్తంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచింది. వరదలోనూ జగన్ రెడ్డి బురద రాజకీయాలు చేశారని మండిపడ్డారు.

# 317జిఓ పై ప్రభుత్వం ఆలోచన చేయాలి...!!

-వికారాబాద్ జిల్లా నిరుద్యోగులకు న్యాయం చేయాలి....!!

-కేజీబీవిలలో సబ్జెక్టు రెండో పోస్టులు నియమించాలి...!!

-టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. వెంకటరత్నం...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** 317 జీవో కారణంగా వికారాబాద్ జిల్లాకు చెందిన వారు రంగారెడ్డికి బదిలీ చేయడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.వికారాబాద్ జిల్లా వాసులను ఇతర జిల్లాలకు పంపి.. ఇతర జిల్లాల వాసులకు వికారాబాద్ లో పోస్టింగ్‌లు ఇచ్చారని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యత్వాన్ని జడ్పీహెచ్ఎస్ నవాబు పేట,చిట్టిగిద్ద,మీనేపల్లి కలాన్,చించల్ పేట్, ఎల్లకొండ,పిఎస్ నవాబ్ పేట్, చిట్టిగడ్డ, తిమ్మారెడ్డిపల్లి ,కడి చర్ల ,మమదాన్ పల్లి , అక్నాపూర్, పూలపల్లి నారెగుడ,గంగ్యాడ,గుబ్బడిపత్తే పూర్, గొల్లగూడ,ఎల్లకొండ, లింగంపల్లి తదితర పాఠశాలలో సభ్యత కార్యక్రమాన్ని నమోదు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా వికారాబాద్ కు కేటాయించిన ఇతర జిల్లాల ఉపాధ్యాయులను వెనక్కి పంపించాలని, దీని వల్ల జిల్లా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని,ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం జిల్లా నిరుద్యోగ సమస్యలను అర్థం చేసుకొని జిల్లాకు కేటాయించిన ఇతర జిల్లాల వారిని పంపాలని వికారాబాద్ జిల్లా నిరుద్యోగుల భవిష్యత్తును కాపాడాలని కేజీబీవీ లలో అత్యధిక ఎన్రోల్మెంట్ చేరడం ద్వారా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తద్వారా కేజీబీవీలలో పనిచేసే చేస్తున్న ఉపాధ్యాయులపై తీవ్రమైన పని ఒత్తిడి పెరిగిందని ఒత్తిడి నివారించే చర్యలుగా జిల్లాలోని అన్ని కేజీబీవీలకు రెండవ సిఆర్ టి లను సబ్జెక్టుతో వారిగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్,మండల అధ్యక్షులు జి.రాములు,ఉపాధ్యక్షులు వెంకటయ్య, కోశాధికారి అశోక్ ,జిల్లా కమిటీ సభ్యులు పరమేష్ ,వెంకటయ్య ,ఏ వెంకటయ్య, సిహెచ్ వెంకటయ్య రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



వేటపాలెం, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో సెప్టెంబర్ 14న జరిపే జాతీయ హిందీ భాషా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. జెడ్పి పాఠశాల వేటపాలెంలో ప్రధానోపాధ్యాయులు ఫణి సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ భాష అయిన హిందీ మాట్లాడడం ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని భారత హిందీ ప్రచార సభ పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. దేశ సమైక్యత సమగ్రత హిందీ భాషతోని సాధ్యమవుతుందని హిందీ భాష భారతదేశాన్ని




ఏకతాటిపై నడుపుతుందని హిందీ ఉపాధ్యాయినులు ఝాన్సీ లక్ష్మి, వ్యాసశ్రీ, హితవచన విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో హిందీ కి సంబంధించిన పలు నమూనాలను ప్రదర్శించారు. అక్కయ్యపాలెం జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భవనం బద్రి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన హిందీ భాష వేడుకల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో పోరాట స్ఫూర్తిని పెంచేందుకు అందరినీ ఏకతాటిపై తెచ్చేందుకు హిందీ భాష ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. హిందీ భాష ప్రతి ఒక్కరూ ఇష్టపడి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పందిళ్ళపల్లి జెడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం శేఖర్ రావు మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని కొనియాడారు. హిందీ భాష నేడు అంతర్జాతీయ భాషగా ఎదిగిందని, పలు ప్రాంతాల్లో సంచరించే వారికి సంభాషణ కోసం హిందీ భాషనే ఎక్కువగా ఉపయోగిస్తారు అన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీమా క్లెయిమ్‌ల ఫెసిలిటేషన్ కేంద్రం

-శని, ఆదివారాల్లోనూ పనిచేస్తుంది

-వరద ప్రభావిత ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం శని, ఆదివారాల్లోనూ పనిచేస్తుందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సెలవురోజులైన శని, ఆదివారాల్లో కూడా ఫెసిలిటేషన్ కేంద్రం పనిచేసేలా ఏర్పాట్లు చేశామని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన, దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలు వంటి ఆస్తులకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ఈ నెల 9 నుంచి నిరాంటకంగా సేవలందిస్తోందని, బీమా సంస్థల ప్రతినిధులు ప్రత్యేక కౌంటర్లలో అందుబాటులో ఉంటారన్నారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా, బీమా కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని చేయడం జరిగిందని.. దీనిద్వారా త్వరితగతిన క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ జరుగుతోందని కలెక్టర్ సృజన తెలిపారు.

## ఎసిఎంఓ గా ప్రమోషన్ పొందిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి....



రామగుండం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** . గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ కి ఉప చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా అభినందనలు తెలియజేసి, పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించిన రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ముస్తఫా, సీనియర్ నాయకులు గట్ల.రమేష్, ధూళికట్ట. సతీష్, కొక్కిరాల శ్రీనివాస్,6వ.డివిజన్ ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ, కరెంగుల సురేష్, మహేష్, గౌస్ ,శ్రీకాంత్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లంభోదరునికి వీడ్కోలు..



నార్పల **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** నార్పల మండల కేంద్రంలో సాయిబాబా రైస్ మిల్లు వద్ద 7 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాధుడు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. కమిటీ నిర్వాహకులు వినాయకున్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. నిమజ్జనం రోజున కమిటీ సభ్యులు స్వామి వారి లడ్డును వేలం నిర్వహించగా 55 వేల రూపాయలకు గాండ్ల నవీన్ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం యువకులు పెద్ద ఎత్తున జై భోలో గణేష్ మహారాజ్ కి జై అనే నినాదాలతో, డీజే దప్పులతో ఆనంద భరితంగా గ్రామ వీధుల్లో స్వామి వారి శోభ యాత్ర నిర్వహించి నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు

## శ్రీ శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా షాబాడ్ మండల కేంద్రం

### జై భీమ్ కాలనీ , చౌరస్తా వినాయక , ఎస్సీ,బీసీ కాలనీ లలో గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న లిచేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ మండలంలో పలు గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన భీమ్ భరత్ గారు మాట్లాడుతూ అందరూ సంతోషంగా పండగ జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి విఘ్నేశ్వరుడైన ఆ మహాదేవుడి అనుగ్రహం పొందాలని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు .. మరియు అన్న దానం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు ,శబాద్ మాజీ సర్పంచ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ లు , చైర్మన్ లు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు....

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

### సర్పంచ్ గొల్లపూడి రమణీ,ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలో స్థానిక అంగన్వాడీ సెంటర్ వద్ద ఐసిడిఎస్ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారుల తల్లులు,గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు వివిధ రకాల పౌష్టికాహార వంటకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణీ,ఎంపిపి గోము వెంకటలక్ష్మి,ముప్పన సావిత్రి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు,చిన్నారులకు పౌష్టికాహారం అందించడం వల్ల వారిలో శారీరక,మానసిక ఎదుగుదల ఉంటుందని, అప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు,వైద్య సిబ్బంది ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఛాంబర్ నుండి టే లి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులకు సూచించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు నిర్వహనకనుగునంగా వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి ఇ ఓ కు సూచించారు. ఈ టే లి కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పత్తి కొనుగోలు రైతుకు సన్మానం



జనం న్యూస్ హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** జమ్మికుంట ప్రతినిధి వ్యవసాయ మార్కెట్ జమ్మికుంట అస్తి దారుల సంఘం కొత్త పత్తి విక్రయదారులు రైతుకు సన్మానం చేయడం జరిగిందితేదీ : 13.09.2024 శుక్రవారము రోజున రైతు గాండ్ల మొగిలి, గ్రామం : ఇల్లందకుంట. వారు కొత్త పత్తి (2) బస్తాలు సాయికృష్ణ ట్రేడర్స్ ఆర్తి కమిషన్ మార్చుట్ జమ్మికుంట. వారి వద్దకు అమ్మకానికి తీసుకరావడం జరిగింది. ఇట్టి పత్తిని నిఖిల్ కాటన్ ట్రేడర్స్ వారు 7119/- రూపాయలుకు కొనుగోలు చేయడం జరిగింది. కొత్త పత్తి తీసుకవచ్చిన రైతును మార్కెట్ కార్యదర్శి సన్మానిచడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా మార్కెట్ సిబ్బంది, ఖరీదుదారులు, ఆర్తిదార్లు, గుమస్తాలు, హమాలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించేందుకు కృషి చేస్తా

### మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయి నిరాశ్రులుగా మిగిలిన బాధితులకు నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందించేలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె కమిషనర్ నూరు నజీబ్ తో కలిసి ఎనిమిదో వార్డులో ఇల్లు కోల్పోయిన బాధితులను పరామర్శించారు. ఇటీవల భారీ వర్షానికి మైను ఇల్లు కూలిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల్లో ఇటువంటి వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే అంబేద్కర్ భవన్ లో ఇల్లు కూలిపోయిన బాధితులకు పునరావాసం కల్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి.




హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** జమ్మికుంట ప్రతినిధి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల యోహాన్ అయిత రాధాకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్ సహాయ కార్యదర్శి ఎం డి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీకే నారాయణరెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ పోలీస్ కార్యాలయం లోని ఏ ఆర్.క్వాటర్స్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం సందర్భంగా పోలీస్ సిబ్బంది, డీపీవో స్టాఫ్ అధికారులతో కలసి అన్నదాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ . రవీందర్ రెడ్డి , ఏవోజోతిర్మనీ , వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి , ఏ ఆర్ ఐ , అరె సై లు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్ , డీపీవో, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా గణపతి కుంకుమ పూజలు .....



హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కల వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు .వినాయక సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని ,వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి ఆ బొజ్జ గణపయ్యను వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో వినాయక సేవా సమితి నిర్వాహకులతో పాటు మహిళా మణులు ,భక్తులు పాల్గొన్నారు .

## వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలి



నందలూరు, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందలూరు గ్రామ పంచాయతీలోని దిగువ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు. ముందుగా వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దాసరి పెంచలయ్య, నందలూరు మండల పార్టీ మాజీ కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు భూమన శివశంకర్ రెడ్డి,బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ యాదవ్,



వైయస్సార్సీపి నాయకులు గంపా సుధాకర్, గీతాల నరసింహారెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బరాజు, దండు గోపీ, ముమ్మడిశెట్టి సుధాకర్,పుత్తా శంకర్, అరిగే నాని, నాగ సుబ్బయ్య, అరిగేల తేజ, మోడపోతుల సుధాకర్, పెంచలయ్య, పసుపులేటి శంకర, అరిగే హరిబాబు, అజీజ్, సుబ్బనరసయ్య, లేబాక యల్లయ్య, లేబాక రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు



నందలూరు, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** మండల పరిధిలో అరవపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) మండల స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా నందలూరు హెచ్.ఎం శ్రీనివాసులు, స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ క్రిష్ణయ్య, అసిస్టెంట్ హెచ్.ఎం షేక్ రౌఫ్ బాష లు మట్లాడుతూ అండర్ 14 మరియు అండర్ 17 విభాగాల్లో విడివిడిగా బాల బాలికలకు శుక్రవారం చెస్, యోగా, అథ్లెటిక్స్ క్రీడల్లో పోటీలు నిర్వహించామని తెలిపారు.ప్రతి క్రీడలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి రాజంపేట డివిజన్ పరిధిలో త్వరలో 7 విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్స్ గౌరీ,సరిత,సుష్మిత, విశ్వనాథ్,జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యాదయ స్కూల్ విద్యార్థులు




జనం రిపోర్టర్ న్యూస్ హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** జమ్మికుంట మండలంలోని స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో జరిగిన అండర్ -14, అండర్ - 17 పాఠశాల మండల స్థాయి పోటీలలో విద్యోదయ విద్యార్థులు సాధించిన విజయాలు 200 మీటర్ల పరుగు పందెం (అండర్ 14 ) ప్రథమ స్థానం కే. సాత్విక్ , 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 14 ) ప్రథమ స్థానం ఎం. హేమంత్, 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 17) ప్రథమ స్థానం డి. శ్యాంసుందర్ , షాట్ పుట్ (అండర్ 17) ప్రథమ స్థానం ఎం సిద్ధార్థ, లాంగ్ జంప్ (అండర్ 17) ద్వితీయ స్థానం ఎం నవదీప్, డిస్క్ త్రో (అండర్ 17) ద్వితీయ స్థానం ఎ.సింధూజ,కబడ్డీ (అండర్ 14) ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మొత్తం ఎనిమిది స్థానాలు అందులో ఐదు ప్రథమ స్థానాలు మూడు ద్వితీయ స్థానాలు విద్యోదయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి డైరెక్టర్ యేబూషి జ్యోతి డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్ అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి విద్యార్థులందరినీ అభినందించారు. ఇక ముందు కూడా ఇలాంటి విజయాలను సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.

## పచ్చధనంతోనే పర్యావరణ పరిరక్షణు-న్యాయమూర్తి భార్గవి



నందలూరు, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నందలూరు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కోర్టులో ఆమె మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి నరసింహులు, సుబ్బరామయ్య, ఆనంద్, మోహన్, షేక్, అనుదీప్, నూర్ కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు...!!

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...!!






క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ పేదల ప్రభుత్వం, రాష్ట్రంలోని పేద వర్గాలకు అండగా ఉంటుంది' అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తహసిల్దార్ జయరాం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.భవిష్యత్‌లో సీఎం సహకారంతో చేవెళ్ల నియోజకవర్గాని మరింత అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, సూపర్డెంట్ అజయ్ కుమార్,నాయకులు నాగిరెడ్డి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోట్ పల్లి మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుని దర్శించుకున్న చేవెళ్లే ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి...!!



కోట్ పల్లి, **సెప్టెంబర్ 13 జనం రిపోర్టర్ :** కోట్ పల్లి మండల కేంద్రం లోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని నిర్వహించిన శుభ సందర్భంగా శుక్రవారం రాత్రి 7 గంటల సమయాల్లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వచ్చి హనుమాన్ మందిరంలో విగ్నేశ్వరుని ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొని కోటిపల్లి మండల పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని విగ్నేశ్వరుని ఆలయానికి పూజలు నిర్వహించారు అదేవిధంగా ఆయనతోపాటు వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, సీనియర్ నాయకులు డాక్టర్ రాజశేఖర్, పతంగి పాండు, కోమటి శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావిరాల రవి, మండల కార్యవర్గ సభ్యులు జగదీష్, బూత్ కమిటీ అధ్యక్షులు పాండు, నాయకులు తలారి రాజు, తుమ్మలి రాజు మండల బిజెపి పార్టీ అధ్యక్షులునాయకలుకార్యకర్తలుతదితరులు ఉన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com